01ATP14F_01ATP14F.qxd 14-10-2023 PM 10:52 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 15 అక్టోబర్ 2023 పేజీలు : 04

### నీలకంఠాపురం రఘువీరారెడ్డి రూటే వేరు

# నిన్న ఢిల్లీలో.. నేడు పొలంలో..

**అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో**

కాంగ్రెస్ అధినేత, సిడబ్ల్యూసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి రూటే సపరేటు. నేడున్న రాజకీయ నాయకుల్లో పెద్ద పెద్ద పదవులు అనుభవించిన వారు దర్జాగా జీవితాన్ని అనుభవిస్తుంటారు. కులాసాగా జీవితాన్ని అనుభవిస్తూ పెద్ద పెద్ద నగరాల్లో జీవిస్తుంటారు. సామాన్యులకు అందుబాటులో ఉండరు. అందులో పల్లెట్ల నివాసంనకు నేతలు దూరంగా ఉంటారు. అయితే నేటి ఎందరో రాజకీయ నాయకులకు విభిన్నంగా తనదైన శైలిలో సిడబ్ల్యూసి సభ్యుడు నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఎక్కువగా పల్లె జీవితం గడుపుతున్నాడు. ఎన్నో పెద్ద పెద్ద పదవులుకాంగ్రెస్ పార్టీలో అనుభవించిన ప్రస్తుతం సామాన్య జీవితం గడుపుతున్నాడు. 40 సంవత్సరాలు రాజకీయ నాయకుడిగా అందులో పది సంవత్సరాలు వివిధ శాఖలకు మంత్రిగా పని చేసి ఒక రైతు బిడ్డగా తనకు ఎంతో ఇష్టమైన వ్యవసాయం ఆ శాఖకు మంత్రిగా కూడా పని చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. రఘువీరారెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు, అనంత వెంకటరామిరెడ్డి లోక్ సభ్యునిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ హయాంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం కింద శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కృష్ణా జలాలను జీడిపల్లి రిజర్వాయర్‌కు తెచ్చే విషయంలో అహర్నిశలు కృషి రైతుల హృదయాల్లో నిలిచిపోయారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో కూడా రఘువీరారెడ్డి తన సొంత వ్యవసాయ పనుల్లో నిమగ్నం అయ్యేవారు. ప్రస్తుతం ఎఐసిసి కీలకమైన కమిటీ అయిన సిడబ్ల్యూసి సభ్యుల్లో మెంబర్ ఉన్నారు. కొద్ది రోజులు కిందట ఢిల్లీలో జరిగిన సిడబ్ల్యూసి సమావేశాల్లో రఘువీరారెడ్డి బిజీబిజీగా గడిపాడు. శ్రీ సత్యసాయిజిల్లా మడకశిర మండలం నీలకంఠాపురం గ్రామంలోని సొంత వ్యవసాయ పొలంలో శనివారం వేరుశెనగ పంటలో బిజీ బిజీగా తోటి రైతులు రైతు కూలీలతో రఘువీరారెడ్డి గడపడం విశేషం.



నీలకంఠాపురం గ్రామం సమీపంలోని తన సొంత పొలంలో వేసిన వేరుశనగ పంటను పరిశీలిస్తున్న రఘువీరారెడ్డి

# తెలుగు సాహిత్య రంగంలో విమర్శాకేంద్రం రాచపాళెం

## - జూలూరు గౌరీ శంకర్, తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ సామిత్య అకాడమీ ఛైర్మన్ గౌరీశంకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌కెయూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ రామకృష్ణారెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 14, ప్రభాతవార్త బ్యూరో**

రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి రాయలసీమ సాహిత్యానికే కాదు రెండు తెలుగు రాష్ట్రాల్లోను తెలుగుసాహిత్యవిమర్శా కేంద్రంగా నిలిచారని తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరు గౌరీశంకర్ అన్నారు. తెలుగు సాహిత్యం విమర్శా రంగానికి కాపలాదారునిగా నిలిచి విమర్శా మార్గలను తమ సూచన లను ఈ తరానికి అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అభ్యుద ప్రగతిశీల సాహిత్యమార్గంలో ఐదున్నర దశాబ్దాలు నిరంతరం రచనలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. అనంతపురం ప్రభుత్వ కళాశాలలోని డ్రామా హాలులో అఖిలభారత అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు పెనుకొండ లక్ష్మీనారాయణ అధ్యక్షతన శనివారం సుప్రసిద్ధ సాహిత్య విమర్శకుడు, కవి, కేంద్ర సామిత్య అకాడమీ పురస్కార గ్రహిత ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి పుస్తకాలు మన నవలలు(సాహిత్యవిమర్శ) మన కథానికలు (సాహిత్యవిమర్శ)లతో పాటు విమర్శా పునర్నవం ప్రత్యేక సాహిత్య సంచిక ఆవిష్కరణ మహోత్సవంలో జూలూరు విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. "మన నవలల" సాహిత్య విమర్శను జూలూరు ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు. అధ్యయనం, అవగా హన, స్పష్టమైన సామాజిక దృక్పథం ఉన్న ప్రగతి శీల విమర్శకుడు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అని ప్రశంసించారు. తెలుగుసాహిత్యంలో కొడవగంటి కుటుంబరావు, కె.వి.రమణారెడ్డి, వల్లంపాటి వెంకటసుబ్బయ్య, రాచమల్లు రామచంద్రారెడ్డి, కేతు విశ్వనాథ్ రెడ్డి లాంటి విమర్శకులు తెలుగుసాహిత్యాన్ని శక్తివంతం చేసేందుకు సానబెట్టారని, ఒకప్పుడు సాహిత్యపేజీలలో సాహిత్య విమర్శలు విస్తృతంగా ప్రచురించబడేవని గుర్తు చేశారు. ఇప్పుడు రాచపాళెం పేరున జరుగుతున్న ఈ సభ విమర్శకు పునరుజ్జీవన వేదికగా నిలుస్తుందన్నారు. తెలుగు సాహిత్య విమర్శ మంచిరూపం తీసుకుంటుందని విశ్వాసం ప్రకటించారు. రాయలసీమ బాంబుల సంస్కృతిపై మంచి కవిత్వం రాశారని, రాచపాళెం సాహిత్య విమర్శా కేంద్రంగా నిఇలవటంలోఆయన 50 యేళ్ళ సుదీర్ఘ సాహిత్య కృషి ఉందన్నారు. సామాజిక విలువల్ని సాహిత్య విలువలతో తూచి చెప్పే సాహిత్యవిమర్శకుడు, సామిత్య విలువలు కోల్పోకుండా రచనలు రావాలని తపిస్తున్న విమర్శకుడు రాచపాళెం అని కొనియడారు. నిరంతరం అధ్యయనం, ఆలోచనలతో రాచపాళెం లాగా వదలకుండా విమర్శలు రాసేవారు నేడు కావాలని, విమర్శ రంగంలో వందల మంది రాచపాళెంలు రావాలనిఅంటూ విమర్శకునికి రాచపాళెం లాగా ఎక్స్‌రే తీసే కళ్ళు ఉండాలన్నారు. సాహిత్య విమర్శ ఎంతబాగుంటే తెలుగు సామిత్యానికి అంత పురోగతి ఉంటుందన్నారు. సాహిత్య విమర్శను బోధించడమే కాదు, తరగతి బయట సమాజంలో ఎదురయ్యే సమవాళ్ళకు ధీటుగా జవాబునిచ్చే వ్యక్తిత్వాన్ని వాళ్ళకు అందిస్తూ, సామాజిక ఉద్యమాలకు పునాదులయ్యే విలువలను, సాహిత్య సామాగ్రిని విద్యార్థులకు అందజేసిన గురువు రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. 60 యేళ్ళ క్రితం కట్టమంచి రామలింగారెడ్డి తెలుగు సాహిత్య విమర్శాదీపం చాలా చిన్నదని చెప్పిన మాట గుర్తు చేస్తూ, కానీ ఈ రోజు ఆ పరిస్థితి లేదు అన్ని అట్లని గర్వించదగ్గ పరిస్థితి కూడా లేదన్నారు. ఎగిసి వస్తున్న అస్తిత్వ ఉద్యమాలను చూసే కోణం మారాలి, ఆ ఘర్షణల్లోంచి ఐక్యత రావాలని, అస్తిత్వ ఉద్యమాలు అంటే ఒక సమూహం బాగుకోసం కాకుండా మొత్తం సమాజాన్ని ఉన్నతీకరించడానికి అన్న విషయాన్ని గుర్తెరగాలన్నారు. అస్తిత్వ వాదం ఏదైఆ కానీ, మొత్తం సమాజ నిర్మాణంపై ప్రభావం చూపిస్తుందని, బిసిలకు సబ్బండ వర్ణాలకు న్యాయం జరగడమంటే అది మొత్తం సమాజానికి న్యాయం జరగడమే అన్నారు. అలా చూసే దశకు సామిత్యం ఎదగకపోతే అది ఘర్షణ వతావారణనాఇనకి దారితీస్తుందని, ఈ ఘర్షణ వాతావరణాన్ని నివారించే పని విమర్శనారంగం చేయాలని చెప్పారు. అస్తిత్వ ఉద్యమాల సాహిత్యం అంటే అది మొత్తం సమాజానికి సంబంధించిన సాహిత్యంగా చూడాలని, అప్పడే తెలుగు సామిత్యం ఆరోగ్యవంతమైన దశకు ఎదుగుతుందన్నారు. ఆచార్య రాచపాళెం 50 యేళ్ళ సాహిత్య జీవిత కృషి విమర్శ పునర్నవం ప్రత్యేక సంచికను ముఖ్యఅతిథి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య మాచిరెడ్డి రామకృష్ణారెడ్డి ఆవిష్కరించి తన సందేశం వినిపంచారు. రాచపాళ్యంసాహిత్య కషిపై విమర్శపునర్నవం ప్రత్యేక సంచికను శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఆచార్య కొలకలూరు మధురజ్యోతి పరిచయం చేశారు. విమర్శపునర్నవం ప్రధాన సంపాదకుడు డా.కె.నాగేశ్వరాచారి నివేదిక సమర్పించారు. కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం గ్రహీత బండి నారాయణ స్వామి ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా.ఎస్.రఘు, సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డా.ఎస్.రఘు, సెంట్రల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ దార్ల వెంకటేశ్వర రావు, సుప్రసిద్ధ సాహిత్య సామాజిక విశ్లేషకులు తెలకపల్లి రవి, వై.గోపి రెడ్డి, డా.గేయానంద్, డా.ఎ.సి.ఆర్.దివాకర్ రెడ్డి, తదితరులు ప్రసంగించారు. మన నవలలు సాహిత్య విమర్శను వరంగల్ తెలుగు అధ్యాపకుడు డా.వి.సంపత్ రెడ్డి పరిచయం చేశారు. ఈ పుస్తకాన్ని కె.చెంచురెడ్డి దంపతులకు అంకితమిచ్చారు. మన కథానికలు సామిత్య విమర్శను వై.ఎస్.ఆర్ జీవిత సాఫల్య పుస్కారం గ్రహీత డా.శాంతినారాయణ ఆవిష్కరించారు. తెలుగు అధ్యాపకుడు డా.బావికాటి రాఘవేంద్ర పరిచం చేశారు. ఈ పుస్తకాన్ని మనదమోహన్ రెడ్డి దంపతులకు అంకితమిచ్చారు. మధ్యాహ్నం వర్తమాన తెలుగు సాహిత్య విమర్శ వివిధ ధోరణులు అనే అంశంపై చర్చా సదస్సు జరిగింది. అనంత అరసం జిల్లా అధ్యక్షులు బి.ఈశ్వర్ రెడ్డి ఈ చర్చా సదస్సుకు అధ్యక్షత వహించారు. వీక్షణం సంపాదకుడు ఎన్‌వేణుగోపాల్ ప్రధాన ప్రసంగంతో ఈ చర్చా సదస్సు ఆసక్తికరంగా జరిగింది. తొలుత ప్రజా గాయకుడు దాసరి ఆదినారాణ ఆలపించిన ఉద్దీపన గీతం అందరినీ ఆకట్టుకుంది. డా.జూటూరు షరీఫ్ వందన సమర్పణ చేసిన ఈ సాహిత్య కార్యక్రమంలో డా.అనంతర మాలతి, కటకం కృష్ణవేణి, మధుర శ్రీ, తోటనాగరాజు, గుంటి మురళీకృష్ణా, పండిట్ రియాజుద్దీన్ అహ్మద్, చెట్ల ఈరన్న, రామలింగమయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆచార్యులు, రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి సభలో పుస్తకాలు ఆవిష్కరిస్తున్న విశిష్ట అతిథులు



రాచపాలెం దంపతులతో ముఖ్య అతిథులు



సభకు హాజరైన కవులు, కళాకారులు

# క్షేత్రస్థాయి వరకు చేరుకున్న ఎంపి ల్యాడ్స్

- ఉపయోగపడే పనులకు ఎంపి ల్యాడ్స్ కేటాయించి పనులు చేపట్టడం అభినందనీయం
- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ ఎంపి ల్యాడ్స్ డిడిజి ఎస్‌హెచ్ అరిందం మోదక్
- ఎంపి నిధులలో ప్రతి పైసాను సద్వినియోగం చేశాం - అనంతపురం ఎం.పి. తలారి రంగయ్య



కృత్రిమ కాళ్లు అందజేస్తున్న దృశ్యాలు



**అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో**

ఎంపి లాడ్స్ నుంచి క్షేత్రస్థాయి వరకు పనులు చేపట్టడం ఎంతో అభినందనీయమని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ ఎంపి లాడ్స్ (ఎంఓఎస్పీఐ) డిడిజి ఎస్‌హెచ్ అరింద మోదక్ పేర్కొన్నారు. శనివారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు వద్ద నున్న ఎంపి ఇంటి వద్ద తాడిపత్రికి చెందిన నిరంజన్ రెడ్డి కృత్రిమ కాలును న్యూ ఢిల్లీ ఎంపి లాడ్స్ (ఎంపిఓఎస్‌పిఐ) డిడిజి ఎస్‌హెచ్ అరిందం మోదక్, ఎంపి డా.తలారి రంగయ్య ఆధ్వర్యంలో అందజేశారు. 2019వ సంవత్సరంలో రైలు ప్రమాదంలో నిరంజన్ రెడ్డి రెండు కాళ్లు పోగొట్టుకోగా, ఎంపి లాడ్స్ (లోకల్ ఏరియా డెవలప్‌మెంట్ ఫండ్స్) నుంచి రూ.14.79 లక్షలు వెచ్చించి అతనికి కృత్రిమ కాళ్లు (ఆర్టిఫిషియల్ లంచ్ బ్లేడ్ అమరిక) బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపి లాడ్స్ డిడిజి ఎస్.హెచ్.అరిందం మోదక్ మాట్లాడుతూ.. క్షే త్రస్థాయికి వచ్చి ఎంపి లాడ్స్ కేటాయించి చేపట్టిన పనులను పరిశీలించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంపి ల్యాడ్స్ క్షేత్రస్థాయి వరకు చేరుకోవడం జరిగిందన్నారు. ప్రజలకు, అభివృద్ధికి ఉపయోగపడే పనులకు ఎంపి లాడ్స్ కేటాయించి పనులు చేపట్టడం పట్ల మినిస్ట్రీ తరపున ఎంపికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన నిరంజన్‌రెడ్డికి కృత్రిమ కాళ్లను ఎంపి లాడ్స్ నుంచి అందజేయడం పట్ల సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపి తలారి రంగయ్య మాట్లాడుతూ.. పార్లమెంట్ నిధులను పంచాయితీ వరకు తీసుకురావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కూడా అవసరమైన నిధులను కేటాయించడం జరిగిందని, దిశ మీటింగ్‌లో కూడా ఎస్టీలకు వాటర్‌ప్లాంట్‌లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపి నిధులలో ప్రతి పైసాను సద్వినియోగం చేసామన్నారు. పార్లమెంట్ సభ్యుడిగా సేవ చేసేందుకు అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, జిల్లా ప్రజలకు రుణపడి ఉన్నానన్నారు. ఎంపి నిధుల్లో 70, 80 శాతం స్మశానాల నిర్మాణానికి నిధులు ఇవ్వగలిగామని, ఆసుపత్రిలో ఆక్సిజన్ ప్లాంట్ నిర్మాణానికి నిధులు ఇచ్చామని, 8 గ్రామాలకు చెందినప్రజలు ఇబ్బందులు పడుతుంటే రూ.2.78 కోట్ల రూపాయలు కేటాయించి బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించామన్నారు. ఎంపి నిధులను సద్వినియోగం చేయడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఎంపి లాడ్స్ డిడిజి, ఎంపి తదితరులు ఎంపి లాడ్స్‌తో ఏర్పాటు చేసిన నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలోని ఆక్సీజన్ ప్లాంట్‌ను, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని క్రయోజనిక్ ట్యాంకర్‌ను పరిశీలించడం జరిగింది. అనంతరం శింగనమల మండల పరిధిలోని తరిమెల-పెద్దవడుగూరు మండలం చిట్టూరు రోడ్డుపై తరిమెల గ్రామం వద్ద రూ.3.6 కోట్ల ఖర్చుతో చేపట్టిన బ్రిడ్జి నిర్మాణాన్ని ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డితో కలిసి ఎంపి లాడ్స్ డిడిజి, ఎంపి తతదితరులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్‌రెడి, పంచాయితీరాజ్ ఎస్‌ఈ భాగ్యరాజ్, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి రసూల్, సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ అండ్ సర్జికల్ ఏజెన్సీస్ క్లీనికల్ హెడ్ చంచల్ భారతిరాజు బంగోర్ తదితరులు పాల్గొన్నారు.

# సంతకాల సేకరణలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల





సంతకాలను సేకరిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో**

ధర్మవరం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వినూత్న కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును వైసీపీ ప్రభుత్వం అరెస్టు చేయడం, అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టం సరికాదని మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ ఆక్రోషంతో ఉన్నారు. మాజీ సీఎం చంద్రబాబునాయుడుపై అక్రమ కేసులను నిరసిస్తూ ్రజల మద్దతు కోరేందుకు మాజీ ఎమ్మెల్యేగోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు ధర్మవరం నియోజకవర్గంలో పల్లెబాట సమస్య ప్రజలకు గురించిసంతకాల సేకరణ చేయించి భారత రాష్ట్రపతికి ఫిర్యాదు చేసేంఉదకు గ్రామాల్లో శనివారం కూడా వివిధ గ్రామాల్లో ప్రకటించిన సంతకాల సేకరణ ఉద్యమంలో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో గోనుగుట్ల సూర్యనారాయణ వర్గీయులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.

# శ్రీసత్యసాయి జిల్లాకు ఎక్స్‌ప్లోజివ్ డిటెక్షన్ డాగ్స్



ఎస్‌పికి గౌరవ వందనం చేస్తున్న జాగిలాలు దృశ్యం



తార, విక్రమ్ జాగిలాలు

**పుట్టపర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

పేలుడు పదార్థాలను పసిగట్టడంతో ప్రత్యేక తర్ఫీదు పొందిన ఎక్స్‌ప్లోజివ్ డిటెక్షన్ డాగ్‌లు శ్రీసత్యసాయి జిల్లా కేంద్రానికి చేరుకున్నాయి. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి సదరు జాగిలాలు పరిశీలించారు. ఈ జాగిలాలు విజయవాడలోని మంగళగిరి ఆరవ బెటాలియన్‌లో 9 నెలల పాటు ప్రత్యేక తర్ఫీదు పొందినట్లు ఎస్‌పి కార్యాలయవర్గాలు తెలియజేశాయి. తార, విక్రమ్‌గా పిలువ బడే ఈ జాగిలాలను శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయించిట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా జాగిలాల వివరాలను సిబ్బంది సుధాకర్, హరిలు ఎస్‌పికి క్షుణ్ణంగా వివరించారు. వీటికి సరైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడమేకాక ఆరగ్యో పరంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్‌పి సూచించారు.

# "బాబాయి"కి అప్పగింతలు.. "అబ్బాయి"కి బుజ్జగింతలు...

## - పంతం నెగ్గిన "బాబాయి"... పంతం వీడిన " అబ్బాయి "... - ఇరువురి పట్ల మమ"కారం"గా " ఎమ్మెల్యే "...?

**గుంతకల్లు, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

గుంతకల్లు పురపాలక సంఘం పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం పట్ల బాబాయ్ - అబ్బాయిల మధ్య నాటి హామీ అంటూ పోటాపోటీ జరుగుతున్న ఉత్కంఠతకు తెరదించిన వైనం. గత కొద్దిరోజులుగా ఉత్కంఠత పట్ల విజయవాడలో పార్టీ పెద్దలు గత మొదటి సమీక్ష తీర్పుకు భిన్నంగా రెండవ సమీక్షలో ఓవైపు " బాబాయి "కు అప్పగింతలుగా, మరోవైపు "అబా ్బయి"కు బుజ్జగింపులుగా తీర్పు ప్రకటించారన్న విషయం ప్రాధాన్యత సంతరించుకోవడంపై మూడు వర్గాలుగా భిన్నస్వరాలుండటం గమనార్హం. గత కొద్దికాలంగా గుంతకల్లు మున్సిపల్ ఛైర్మెన్ పీఠంపై " బాబాయి - అబ్బాయి "ల మధ్య జరుగుతున్న అంత ర్యుద్ధం పట్ల పట్టణంలో పార్టీ తీర్పు ఏవైపు అంటూ ఓ సంచలనంగా మారింది. సదరు ఛైర్మెన్ పీఠం పట్ల బాబాయి-అబ్బాయి మధ్య అంతర్యుద్ధంలో భాగంగా గత మాసంలో మొదటిసారిగాను, గత కొద్ది రోజుల క్రితం మరోమారుగా (రెండవసారి) విజయవాడ కేంద్ర కార్యాలయం వద్ద మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వద్ద పంచాయితీగా మంతనాలు సాగినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా సదరు మంతనాల సమాచారం మేరకు నాడు ఇచ్చిన హామీ అంటూ ఒకరు, ప్రస్తుతం కాదంటూ మరొకరుగా వారిరువురి పంతాల పట్ల కీలక పరిణామంగా మారిన తరుణం చోటుచేసుకుంది. ఈక్రమంలో సదరు పెద్దలు నిర్ణయాలలో భాగంగా " బాబాయి "కు " అప్పగింతలు "గాను, " అబ్బాయి "కు " బుజ్జగింతలు "గాను తుది తీర్పు ఇచ్చినట్లు సమాచారం. దీంతో పెద్దల తీర్పు పట్ల అప్పగింతలలో ఒకరికి ఆనందం, బుజ్జగింతలలో మరొకరిలో ఆశ్చర్యంతో కూడిన ఆవేదన తీరున్నట్లు వారి వారి అభిమానులలో ఆశ, నిరాశల తీరుగా పట్టణంలో ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా మున్సిపల్ ఎన్నికల రణం ముగింపు ప్రజాతీర్పులో విజయకేతనం నుండి వారిరువురి మధ్య పోటీలో భాగంగా నాడు చెరి రెండున్నర యేళ్లుగా ఛైర్మెన్ పీఠం అధిష్టించాలన్న తీర్పును ఎంపి తలారి రంగయ్య సమక్ష్యంలో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నూతన కౌన్సిలర్ల సమీక్షలో భాగంగా పదవుల కేటాయింపు చర్చలు సాగించిన వైనం ఉంది. నాటి సమీక్షలో ఇచ్చిన హామీ మేరకు పదవీ కాలవ్యవధి ముగింపు సమయం దగ్గరౌతున్న తరుణంలో బాబాయికి స్వయానా వదిన (మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఎన్.గాదిలింగప్ప సతీమణి ఎన్.వెంకటలక్ష్మి)కు ఛైర్మెన్ పదవీ భాధ్యతలను అప్పగిస్తామన్న విషయంపై అబ్బాయి పట్టుదల ప్రతిష్టగా మారింది. ఈ విషయంలో వారిరువురు గత కొద్ది మాసాలుగా జిల్లాలో పలువురు ఎమ్మెల్యేలతో పాటు ఎంపి తదితర పార్టీ శ్రేణులు వద్ద నాడు ఇచ్చిన హామీ అంటూ " అబ్బాయి ", ససేమిరా పీఠం మాకే కావాలంటూ హామీ విస్మ రింపులో " బాబాయి " భీష్మించుకున్న తీరుంది. వారి నిర్ణయాల పట్ల ఎవరి పక్షాన నిలబడాలన్న విషయంలో పెద్దలు ఓవైపు తలలు పట్టుకున్న తీరుండగా మరోవైపు వారి వారి అభిమానులకు ఛైర్మెన్ పీఠం ఓ ప్రతిష్టగా మారిందనడంలో ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తూ బలపరీక్షలుగా ప్రచారాలతో ఆసక్తి చూపడం పట్టణంలో ప్రశ్నార్థకంగా మారిందనడంలో అతిశయోక్తి లేదు. కాగా నాడు విజయవాడలో మొదటిసారిగా జరిగిన సమీక్షకు సంబందించి గత సెప్టెంబర్ 25వ తేదీన "వార్త" దినపత్రికలో ప్రచురితమైన పంతం నెగ్గిన " అబ్బాయి " - పంతం వీడిన " బాబాయి " కథనంకు భిన్నంగా మరోమారుగా విజయవాడలోనే (రెండవసారి) పార్టీ పెద్దల సమీక్షలో జరిగిన వారిరువురి అంతర్యుద్ధంలో భాగంగా ప్రస్తుతం పంతం నెగ్గిన " బాబాయి "గాను, పంతం వీడిన " అబ్బాయి "గాను నాటి తీర్పు నేడు తారుమారైన ఘటన చోటుచేసుకుంది.సదరు సంఘటన పట్ల పార్టీ ప్రతిష్టలో ఇదే రాజకీయం అన్న భావనగా రాబోవు ఎన్నికలలో తనకు పోటీ అన్న సందేహంతో వారిరువురి పట్ల ఎమ్మెల్యే తీరులో మమ"కారం".? చూపించారంటూ పలు ఛలోక్తులతో నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో వారి వారి అభిమానులు బహిరంగ సమీక్షలు సాగుతుండటం కొసమెరుపు. ఏదిఏమైనా పార్టీ పెద్దల ఆదేశాల అప్పగింతలతో ఓవైపు " బాబాయి " ఎన్.రామలింగప్ప సతీమణి ఎన్.భవాని యధాస్థానంలో ఛైర్మెన్ పదవికి గండం తప్పిందన్న తీరుండటం విశేషం. పార్టీ పెద్దల తీర్పుపై మరోవైపు " అబ్బాయి " మాత్రం అసంతృప్తి ఉన్నా వారి ఆదేశాలు శిరసా విహించడమే ప్రాధాన్యతలో భాగంగా రాబోవు రోజులలో తన భవిష్యతు_్తకు మార్గదర్శకంగా పార్టీలో తన పాత్ర కీలకం చేసుకునేందుకు సన్నాహాలుగా వారి సలహాల మేరకు అంకిత భావంతో పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వ పనితీరుపై ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ఉపక్రమిస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే ప్రభుత్వం అందిస్తున్న నవరత్నాలు పథకాల అమలును స్థానిక నియోజకవర్గంతో పాటు పార్టీ జిల్లా పెద్దలతో సమీక్షించి వారితో సంయుక్తంగా జిల్లా స్థాయిలోని వివిద పట్టణ గ్రామీణ ప్రాంతాల వారీగా విస్తృత పర్యటనలతో ప్రచారం సాగించేందుకు శ్రీకారంకు సమాయత్తం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# ఎమ్మెల్యేకారుపై డిటోనేటర్ దాడి నిందితుడు అరెస్టు

**యజమానికి భయపెట్టేందుకే డిటోనేటర్ దాడి : డియస్పీ ఖాసింఫీరా**



మాట్లాడుతున్న డీయస్పీ ఖాసింపీరా

**పెనుకొండ అక్టోబర్14 ప్రభాతవార్త**

ఎమ్మెల్యే కారుపై డిటోనేటర్ దాడి చేసిన నిందితుడు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డియస్పీ ఖాసీం ఫీరా పేర్కొన్నారు. శనివారం డియస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డియస్పీ అందించిన వివరాల మేరకు సోమందేపల్లి మండలం గుడిపల్లికి చెందిన గణేష్ అనే వ్యక్తి రమణ వద్ద బ్లాస్టింగ్ పని చేస్తున్నారన్నారు. అప్పుడపుడు డిటినేటర్లు దొంగలించి అమ్ముకుని మద్యం సేవించేవాడన్నారు. ఈనేపథ్యంలో ఈనెల 8వ తేదిన గోరంట్లలో వైఎస్ఆర్ సీసీ శ్రేణులు చేపట్టిన బైక్‌ర్యాలీలో సాయిరాం అనే వ్యక్తితో కలిసి గణేష్ పాల్గొన్నాడన్నారు. అమ్మకాని తెచ్చుకున్న మూడు డిటోనేట్లును తన యజమానిని భయపెట్టేందుకు ఎమ్మెల్యే కారుపై విసిరాడన్నారు. ఈ ఘటనలో రెండు డిటోనేట్లు కారుపై, మరోకటి పక్కన పడ్డాయన్నారు. కారుపై దాడి చేయడంపై విచారణ చేసి నిందితున్ని అరెస్టు చేశామన్నారు. ఈ సమావేశంలో గోరంట్ల, పెనుకొండ సీఐలు సుబ్బరాయుడు, రాజారమేష్, కియా ఎస్సై రమేష్‌బాబు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు కార్పోరేట్ వైద్యం అందించాలి

**- చంద్రబాబు ఆరోగ్యంపై కోర్టు జోక్యం చేసుకోవాలి**

**- తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత**



నల్లబెలూన్లతో నిరసన తెలుపుతున్న తేదేపా శ్రేణులు

**పెనుకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడుకు కార్పోరేట్ వైద్యం అందించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి సవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెనుకొండ పట్టణంలో నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా సవిత ఆధ్వర్యంలో నల్లబెలూన్లతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని చంద్రబాబు ఆరోగ్యంపై జగన్ ప్రభుత్వం తప్పుడు సమాచారాన్ని బయటకు పంపుతోందని ఆరోపించారు. డాక్టర్ల రిపోర్టు కాకుండా సజ్జల స్క్రిప్టును అధికారులు విడుదల చేస్తున్నారని ఆమె విమర్శించారు. జైల్లో అపరిశుభ్రత వాతావరణం, కలుషిత, నీటిని సరఫరా చేయడం వల్లేచంద్రబాబుకు అలర్జీ వచ్చిందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. కోర్టులు జోక్యంచేసుకుని చంద్రబాబుకు మెరుగైన వైద్యమందే విధంగా చూడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే రాష్ట్రం అగ్నిగుండంలా మారిపోతుందని ఆమె ప్రభుత్వంను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాధవనాయుడు, మాజీ జడ్పిటిసి, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ శ్రీరాములు, సీపిఐ శ్రీరాములు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, రామకృష్ణరెడ్డి, త్రివేంద్ర నాయుడు, మాజీ ఎంపిటిసి రమణమ్మ, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, మాగే చెరువు సర్పంచు నరసింహులు, మారుతి ప్రసాద్, చిన్నపోతున్న రాంపురం అంజి, గ్రామ కమిటీ అధ్యక్షుడు లింగేస్వర, వాసుదేవరెడ్డి, కేతగాని చెరువు లోకేష్, గుట్టూరు శ్రీనివాసులు, పోతన్న, మల్లికార్జున, వీరచిన్న, కొగిర నర్సిరెడ్డి, ఓబన్న, చాలకూరు ఆదినారాయణ, బాబు పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితులపై కేంద్రం జోక్యం చేసుకోవాలి

**- జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్**



**గుడిబండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

నారా చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితులపై కేంద్రం జోక్యం చేసుకోవాలని తెదేపా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇవి ప్రజాస్వామ్యానికి చీకటి రోజులని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడును అక్రమ కేసులు బనాయించి అరెస్టు చెయ్యడం చాలా దారుణమన్నారు. చంద్రబాబునాయుడు ఆరోగ్య సమస్యలు చూస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డి మీద పలు అనుమానాలు కలుగుతున్నాయని, వెంటనే కేంద్రం జోక్యం చేసుకుని నారా చంద్రబాబునాయుడును వెంటనే విడుదల చేయాలని మంజునాథ్ కోరారు. అలాగే ఇటీవల మడకశిర ఎంఎల్ఏ పలుమనేరు తిప్పేస్వామి మాట్లాడుతూ.. పక్కా ఆధారాలతోనే చంద్రబాబుని అరెస్టు చేశారని అంటున్నారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా అరెస్టు చేసి పక్కా ఆధారాలతో అరెస్టు చేశారని అంటున్నావే మరీ ఆ రోజు ఆధారాలు ఎందుకు చూపించలేదని, సిఐడి కార్యాలయంలో కూర్చోబెట్టి రిమాండ్ రిపోర్టు తయారు చేశారంటే మీ అరెస్టు ఎంత సక్రమమో ప్రజలకు అర్థమైందని, తెలుగు ప్రజల యొక్క ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు బనాయించి అరెస్టు చెయ్యడం దుర్మార్గమైన చర్యగా, ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానంగా ఆయన అభివర్ణించారు. తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో పెరుగుతున్ను ఆదరణ చూసి ఓర్వలేక అసహనంతో ఈ విధంగా అరెస్టు చెయ్యడం పిరికి పంద చర్య అని ఎవరెన్ని కుట్రలు చేసినాచంద్రబాబు కడిగిన ముత్యంలా అక్రమ అరెస్టును ఛేదించుకుని వస్తారని చంద్రబాబు మీద నింద వెయ్యడం అంటే సూర్యుని వెలుగుకి చెయ్యి అడ్డు పెట్టడమేనంటూ పలమనేరు తిప్పేస్వామి మాటలను తీవ్రంగా దుయ్యబట్టారు. అ ఈ దుర్మార్గపు ప్రభుత్వం తెలుగు ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పి, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**పుట్టపర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

నిత్యవసర సరుకులు, కూల్‌డ్రింగ్స్ తదితర వాటిని ఎంఆర్‌పి ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని లీగల్ మెట్రాలజీ అధికారి మహమ్మద్ గౌస్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం పుట్టపర్తి, కొత్తచెరువు, నల్లమాడ మండల కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించిన వారు పలు కేసులను నమోదు చేశారు. కొత్తచెరువు నందు చౌకధాన్యపు డిపోలను తనిఖీ చేసి 20 కిలోల బియ్యంకు 1.5 కిలోలు తక్కువ రావడం గుర్తించి , బియ్యం తక్కువ తూకాలు ఇస్తుండడం పట్ల కేసు నమోదు చేశాడు. అలాగే ప్యాకేజీ వస్తువులపై తయారీ దారు చిరునామా, ఎక్స్‌పైరీ డేట్‌లను ముద్రించకపోవడంపై కేసులు నమోదు చేసినట్లు తెలియజేశారు. కూల్‌డ్రింక్ షాపులలో ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు అమ్ముతుండడంతో అటువంటి వారిపై 5కేసులు నమోదుచేసినట్లు అధికారులు తెలియజేశారు. మొత్తం అన్నికేసులకు రూ.43 వేల వరకు జరిమాన విధించిట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారులు విశ్వనాథ , మహమ్మద్‌లు ఉన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



టీచర్ సత్యనారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

**కొత్తచెరువు, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

ఇటీవల మృతి చెందిన, అనారోగ్యంతో బాధపడుతున్న పలుకుటుంబాల వారిని పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి శనివారం పరామర్శించారు. మండల పరిధిలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ వైఎస్ఆర్‌సిపి నాయకులు సత్యనారాయణ రెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, వాలంటీర్ జోత్స్న భర్త నాగరాజులు ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. అలాగే అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వైసిపి నాయకులు నాగేశ్వర్ రెడ్డి తండ్రి నరసింహారెడ్డిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు కొంత మేర ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే వెంట వైకాపా మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, సింగిలివిండో ప్రెసిడెంట్ తిప్పారెడ్డి, రామచంద్ర, సర్పంచ్ రూప్లానాయక్, మహబూబ్ బాషా, కోఆప్షన్ మెంబర్ మున్వర్ బాషా, చక్కిరప్ప, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# దసరా సెలవులకు ఊరెళ్లున్నారా..

**- తస్మాత్ జాగ్రత్త సిఐ సుబ్బరాయుడు**



**గోరంట్ల,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

దసరా సెలవులకు ఊరెళ్లున్నారా తస్మత్ జాగ్రత్త దసరా పండుగ సందర్భంగా ఏ ఊరికైనా వెళ్లినట్టయితే మండల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని శనివారం సిఐ సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ విలువైన బంగారం, వెండి, నగదును సాధ్యమైనంత వరకు బ్యాంక్ లాకర్లో భద్రపరుచుకోని, ఇళ్లలో విలువైన వస్తువులు ఏవి ఉంచుకోరాదని మీరు ఏఇంటికి తాళం వేసిన ఊరికి వెళుతున్నారా అయితే మా సమీప పోలీసన స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సెలవుల్లో ఊర్లకు వెళుతున్న వారు ఇంటి బయట, ఇంటి లోపల కనీసం 1,2 లైట్లు వేసి వుంటే మరి మంచిదని ఇంటికి ఇరువైపులా నమ్మకమైన వారు ఉంటే మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లటం మంచిదని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 112కు లేదా 9440901876 ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# దేవాలయం నిర్మాణానికి విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న దృశ్యం

**గోరంట్ల,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

గోరంట్ల గ్రామంలో ఈడిగ గౌడ సంఘం అధ్వర్యంలో నిర్మాణం చేయుచున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ నార్మిణార్థం హిందేపురం పట్టణానికి చెందిన రామకృష్ణప్ప లక్ష రూపాయలు, హిందూపురం ఆర్య ఈడిగ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.పుల్లయ్య గౌడ్(పుల్లార్‌రెడ్డి)రూ 50116 రూపాయలు, అదేవిధంగా సంతేబిదునూరు శ్రీనివాసులు రూ 20 వేల రూపాయలు, దేవేంద్రగౌడ్ రూ 10వేల రూపాయలు విరిళాన్ని ఈడిగ గౌడ సంక్షేమ సంఘం సభ్యులకు అందజేయడం జరిగింది. థవీరందరికి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి అశీస్సులు ఎల్ల వెళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నమని తులిపారు. ఈ కార్యక్రమంలో ఈడిగ గౌడ సంఘం అధ్యక్షులు గిరిధర్ గౌడ్, గౌరవాధ్యక్షులు రంగప్ప, కొండాపురం వేణుగోపాల్, పాలసముద్రం నారాయణప్ప, డాబా కృష్ణ. టీచర్ నాగేంద్ర, టైలర్ కృష్ణ, పులూరు రాము, అర్టిస్ట్ విజయ్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు గౌడనహాళ్ళి విద్యార్థినులు



ఉపాధ్యాయులతో రమ్య, లావణ్య

**మడకశిర అక్టోబర్ 14 ప్రభాతవార్త**

మండలపరిధిలోని గౌడనహాళ్ళి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జివి.రమ్య మరియు ఎన్.లావణ్యలు అండర్ 17 బేస్‌బాల్‌కు ఎంపికైన సందర్భంగా జివి.రమ్య, ఎన్.లావణ్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర, ఉపాధ్యాయులు సి.నరసింహమూర్తి, యం.లక్ష్మీనారాయణ, బి.నరసింహమూర్తి, ఈ.నరసింహమూర్తి, బి.ఎరమల, శివయ్య, కవిత, అరుణ, వహీదా మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కార్మికులకు అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అగళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

పి.బ్యాడిగెర గ్రామంలో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ తదితర అంశాలపై అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ లక్ష్మానాయక్, డాక్టర్ శివానంద, సూపర్‌వైజర్ నర్సారెడ్డి, షమీవుల్లా తదితరుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు . జ్వరాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు సూచించారు. దోమలు రాకుండా రాత్రి వేళల్లో దోమ తెరలు కట్టుకోవాలని దోమల లార్వాల నివారణకు చర్యలు తీసుకోవాలని అదే విధంగా శుక్రవారం రోజు డ్రైడే పాటించాలని సూచించారు. రక్తనమూనాను కూడా సేకరించారు. జ్వరాలు వచ్చిన తర్వాత కాదు జ్వరాలు రాకుండానే ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రేపు ఎమ్మెల్యే రొద్దం మండల పర్యటన

**రొద్దం, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

సోమవారం ఎమ్మెల్యే శంకర్‌నారాయణ రొద్దం మండలంలో పర్యటన ఉంటుంది. ఉదయం 9 గంటలకు మొదట చిన్న గువ్వలపల్లి సిమెంట్ రోడ్డు ప్రారంభం తరువాత పెద్దగువ్వల పల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొంటారు. మండలంలోని సర్పంచులు, మార్కెట్ యార్డు చైర్మన్, ఎంపిటిసిలు, వైస్ ఎంపిపిలు, గృహ సారథులు, సచివాలయాల కన్వీనర్లు, వాలెంటీర్లు, పార్టీ శ్రేణులు, అన్ని అనుబంధ సంఘాల కమిటీల సభ్యులు, ఫీల్డ్ అసిస్టెట్లు, వార్డు సభ్యులు, రేషన్ డీలర్లు, యానిమేటర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ బోయ తిమ్మయ్య కోరారు.

# ప్రతిపక్ష పార్టీల అణిచివేతే లక్ష్యంగా వైసిపి పాలన కొనసాగుతుంది



నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

**ధర్మవరం,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పట్ల ప్రభుత్వానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉందని, ప్రతిపక్ష పార్టీల అణిచివేతే లక్ష్యంగా వైసిపి పాలన కొనసాగుతోందని తేదేపా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచన మేరకు నిరసనగా నాయకులు, కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శనగా టిడిపి జెండాలతో, పట్టణంలోని గాంధీనగర్ సర్కిల్ నుండి ఎన్టీఆర్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్ వరకు ర్యాలీగా వెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చంద్రబాబుకు సౌకర్యాలా కల్పనలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారు మడ్డిపడ్డారు. చంద్రబాబుకు ప్రాణాల ముప్పు ఉందని కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు తెలిపినా కూడా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలే గట్టిగా బుద్ధి చెబుతూ, టిడిపిని భారీ మెజారిటీతో గెలిపిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య, కత్తుల బాబ్జిచమేకల రామాంజనేయులు, సదాశివ, చీమల రామంజి, రాళ్లపల్లి షరీఫ్, బొట్టు క్రిష్ణ, కేశగాళ్ల శ్రీనివాసులు, మాధవరెడ్డి, గోశాల శ్రీరాములు, బాబ్జి, రాజాతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి శరణ్య రాత్రుల మహోత్సవ వేడుకలు



**ధర్మవరం,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

పట్టణంలోని బ్రహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈ నెల 15వ తేది నుండి 23వ తేది వరకు శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి శరన్నవ రాత్రుల మహోత్సవ వేడుకలను నిర్వహిస్తునంనట్లు ఆలయ ఈఓ వెంకటేశులు, ఆలయ చేర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, అర్చకులు మకరంద బాబు, కోనేరయార్యు లు, భాను ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్వాశ్వత వంశ పారంపర్య ఉభయ దాతలుగా జగ్గా వంశీయులు నిర్వహిస్తు న్నారని, ముఖ్య అతిదులుగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కూడా రానున్నారని తెలిపారు. ఈ నెల 15న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలంకారం, 16న గాయత్రి దేవి, 17న, శ్రీ లలితాదేవి, 18న రాజరాజేశ్వరి దేవి. 19న లక్ష్మి నరసింహ స్వామి, 20న శ్రీ గజలక్ష్మిదేవి, 21న శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి, 22న శ్రీ దుర్గా దేవి, 23న గ్రామోత్సవ ఆలంకారములు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి రోజు చేసే ఆలంకారం దాతల సహాయ సహకారాల మీదుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతల పేరిట ప్రత్యేక పూజలు కూడా నిర్వహిస్తామని కావున అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు.

# నేటి నుంచి దసరా ఉత్సవాలు



**తాడిమర్రి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

తాడిమర్రిలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో నేటి నుంచి దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఆదివారం నుంచి ప్రారంభమైన ఉత్సవాలు 24వ తేది వరకు 10 రోజులపాటు దసరా ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. 23వ తేది దశమి సందర్భంగా ప్రజలు అమ్మవారి గుండ ప్రవేశ కార్యక్రమం రాత్రికి దైవ దర్శనం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. 24వ తేదిన జరిగే వసంతోత్సవం, ఉయ్యాల సేవతో దసరా ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆర్య వైశ్యులందరూ, అలాగే దాతలందరూ కలిసి రావాలని ఆర్య వైశ్య సంఘం వారు కోరారు.

# ఉధృతంగా మారిన పోస్టుకార్డుల ఉద్యమం

**ధర్మవరం టౌన్; అక్టోబర్ 14 ప్రభాతవార్త**



పోస్టుకార్డులు చూపుతున్న జనం

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ మాజీ ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరవర్గం నిర్వహిస్తున్న పోస్టుకార్డుల ఉద్యమం ఉధృతంగా సాగుతోంది. చంద్రబాబుకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రపతి దృష్టికి తెచ్చేందుకు 28 రోజుల నుండి నియోజకవర్గంలో ఈ ఉద్యమం కొనసాగుతోంది. ఇందులో భాగంగా శనివారం ధర్మవరం పట్టణంలోని 33వ వార్డు పరిధిలో ఈ ఉద్యమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి పోస్టు కార్డులను అందజేస్తూ చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలని కోరారు. పెద్దసంఖ్యలో జనం ముందుకువచ్చి పోస్టుకార్డులు రాసి చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసించారు. ముఖ్యంగా మహిళలు స్వచ్ఛందంగా వచ్చి పోస్టుకార్డులను రాసేందుకు బారులు తీరారు. స్థానిక పోస్టాపీసుకు ర్యాలీగా వెళ్ళి కార్డులను పోస్టు బాక్స్‌లో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుపై రాష్ట్రప్రభుత్వం కక్షకట్టి జైలుకు పంపిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ చర్యలను తప్పుపడుతూ వారు వైసిపి వ్యతిరేక నినాదాలు చేశారు. చంద్రబాబునాయుడుకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ లక్ష పోస్టు కార్డుల ద్వారా రాష్ట్రపతికి సమాచారం పంపనున్నట్లు తెలిపారు. అక్రమకేసులను బనాయించి చంద్రబాబును జైలుకు పంపిన రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కార్డులలో రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న విధానాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకపోయినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వెళ్ళి పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారని వారు వాపోయారు. ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అబాసుపాలు చేసి ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వారు వాపోయారు. కార్యక్రమంలో డిష్ రాజు, పొరాళ్ళ రహీం, దుస్సా క్రిష్ణ, గంధమనేని నారాయణస్వామి, ఆదినారాయణ, వెంకటేష్, గిరిధర్, హరి, ఖాసీం, దావూద్‌లతో పాటు వార్డు నాయకులు కార్యకర్తలతో పాటు పెద్దసంఖ్యలో జనం పాల్గొన్నారు.

# ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతం

**పెనుకొండ అక్టోబర్ 14, ప్రభాతవార్త**



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న యూటిఫ్ నాయకులు

ఆత్మీయ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరం విజయవంతమైంది. శనివారం పట్టణంలోకి ఎస్‌వీఆర్ ఆస్పత్రిలో మార్క్ సూపర్ స్పెషాలిటీ హార్ట్‌కేర్ అస్పత్రి సౌజన్యంతో వైద్యశిభిరం నిర్వహించారు. ఆత్మీయ ట్రస్టు చైర్మన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిసుధాకర్, భూతన్న, నారాయణస్వామిలు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

# కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**- ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత**



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

**ధర్మవరం,అక్టోబర్ 14,ప్రభాతవార్త**

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికి వినతి పత్రాన్ని ఉద్యోగులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా డేటా ఎంట్రి ఆపరేటర్స్ కేజీబివి టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఉదోయగులుగా నిర్వహిస్తున్నమని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోని వెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగులు విలేఖరులతో మాట్లాడుతూ మాకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగులు మృతి చెందితే ఎక్స్‌గ్రేషియా కింద 10 లక్షలు వెంటనే మంజూరు చేయాలని, చనిపోయిన ఉద్యోగి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియమకం కింద ఉద్యోగం ఇవ్వాలని, 62 ఏళ్ల వయస్సు దాటిన తర్వాత ఆ కుటుంబానికి 10 లక్షల పరిహారం అందించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కూడా కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామన్న, అధ్యక్షులు ఓబిరెడ్డి, ఉద్యోగులు వరలక్ష్మి, వరాలు, శకుంతల, చంద్రయ్య, రాజేష్, భాస్కర్, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయికు ఎంపికైన విద్యార్థులు

**బుక్కపట్నంరూరల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త**



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు దృశ్యం

ఉమ్మడి అనంతపురం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారంజరిగిన అండర్ 17 వేయిట్ లిఫ్టింగ్ పోటీల యందు సత్యసాయి జిల్లా బుక్కపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకుచెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు జగదీష్ తెలియజేశారు. 87 కెజీల విభాగంలో 10వ తరగతి విద్యార్థి కె.సుభాష్, 108 కిలోల బరువు ఎత్తి సత్తాచాటాడు. 77 కెజీల విభాగంలో 9వ తరగతి విద్యార్థి గణేష్ రెడ్డి 104 కిలోలు, 73 కెజిల విభాగంలో 10వ తరగతి విద్యార్థి ఎన్.చరణ్‌కుమార్ 102 కిలోల బరువులు ఎత్తి ఆ విభాగాల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు పిడి నాగరాజు తెలిపారు. అక్టోబర్ నెలలో కర్నూలులో జరిగే రార్స్టట స్థాయి పోటీలలో వీరు పాల్గొంటారన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల సిబ్బంది అభినందించారు.

# దాడులు నిర్వహించిన సెబ్ అధికారులు





ఇసుక ట్రాక్టర్‌ను సీజ్‌చేసిన దృశ్యం

పట్టుబడ్డ అక్రమ మద్యంను చూపుతున్న దృశ్యం

**పుట్టపర్తి, అక్టోబర్ 14, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆదేశాల మేరకు వివిధ ప్రాంతాలలో సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. జిల్లా పోలీస్ కార్యాలయ వర్గాలు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రొద్దం మండలం గౌరాజుపల్లిలో పుట్టపర్తి సెబ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సిబ్బంది, రెండు ఎన్‌డిపిఎల్ కేసులు నమోదు చేసి నిందితుల నుండి 104 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే హిందూపురం సెబ్ స్టేషన్ పరిధిలో హిందూపురం మున్సిపాలిటీ నందు 1 ఎన్‌డిపిఎల్ కేసు, సికెపల్లి సెబ్ స్టేషన్ పరిధిలో కనగానపల్లి పెట్రోల్ బంక్ వద్ద 1 ఎన్‌డిపిఎల్ కేసు, మడకశిర సెబ్ స్టేషన్ పరిధిలో మందపల్లి, గుడిబండ మండలం వద్ద 1 ఎన్‌డిపిఎల్ కేసు మొత్తం 03 కేసులు నమోదు చేసి 91 కర్ణాటక మద్యం పాకెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇసుక దందా మీద నిఘా వేసి తనకల్లు సెబ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది పకడ్బందీగా దాడులు నిర్వహించి ఎం.సి.తాండా, తనకల్లు మడలం వద్ద అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకొని కేసు నమోదు చేసి 4 టన్నుల ఇసుకను, ఒక ముద్దాయిని అదుపులోకి తీసుకొని తనకల్లు పోలీస్ స్టేషన్‌కు హ్యాండోవర్ చేసినట్లు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**అగళి, అక్టోబర్ 14 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో విష జ్వరాలు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు సోకకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంఎల్‌హెచ్‌పి నవీన్, హెచ్‌ఎ సుందరయ్య, ఎఎన్ఎం బిక్షవతి, ఆశావర్కర్లు త్రివేణి, తిమ్మరాజమ్మ, సావిత్రమ్మ తదితరులు డాక్టర్ శివానంద, సూపర్‌వైజర్ నరసారెడ్డి ఆదేశాల మేకు ఆ గ్రామంలో ర్యాలీ నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దోమకాటుకు గురి కాకుండా సంయత్రం వేళల్లో వేపాకు పొగ వేసుకోవాలని శుక్రవారం రోజు డ్రైడే పాటించాలని సూచించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రైతు మృతి

**ఉరవకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త**



మృతి చెందిన బోయ వన్నూరుస్వామి

ఈనెల 9న మండల పరిధిలోని రేణిమాకుపల్లి గ్రామంవద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన రైతు బోయ వన్నూరుస్వామి (64) చికిత్స పొందతూ మృతి చెందారు. ఉరవకొండలో పురుగుల మందులు తీసుకొని స్వగ్రామానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన ఆయన్ను వైద్యుల సూచనల మేరకు కర్నూల్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందతూ శుక్రవారం సాయంత్రం ఆయన మృతి చెందారు. మృతుని భార్య లక్ష్మిదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఏఎస్ఐ హనుమంతరెడ్డి కర్నూల్ ఆసుపత్రిలో మృతదేహనికి శవ పరీక్షల అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడు వ్యవసాయం ఆధారపడి జీవిస్తుండగా ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

# కళ్లు ఉండి చూడలేని కబోది ప్రభుత్వం

## - రాక్షస ఆనందం కోసమే చంద్రబాబు అక్రమ అరెస్టు - మచ్చలేని నాయకుడు చంద్రబాబునాయుడు బయటికి వస్తారు - బాబు ఆరోగ్యం కోసం కులమతాలకు అతీతంగా ప్రార్థనలు - మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా



పాలపాటి దిన్నెలో ప్రత్యేక పూజలు నిర్వ హిస్తున్న మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా



నానా దర్గాలో పూజలు చేస్తున్న అత్తారు చాంద్‌బాషా

కదిరి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితులపై వాస్తవాలు తెలియకుండా ప్రభుత్వం కపట నాటకాలు ఆడుతోందని, కళ్లు ఉండి చూడలేని కాంబోతు ప్రభు త్వానికి వచ్చే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు అం దరూ సిద్దంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్ బాషా పేర్కొన్నారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని శనివారం పట్ట ణంలోని శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ంలో మాజీ ఎమ్మెల్యే అత్తారు చాంద్‌బాషా ప్రత్యేక పూజా కార్య క్రమంలో పాల్గొని నల్లచెరువు మండలంలోని శ్రీపాలపాటి దిన్నె ఆంజినేయ స్వామి దేవస్థానం వరకు పాదయాత్ర నిర్వహించి నానా దర్గాలో ప్రార్థన లు, పాలపాటి దిన్నె ఆంజినేయస్వామి ఆలయంలోప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాక్షస ఆనందం కోస మే ఎటు వంటి తప్పు చేయకపోయినప్పటికీ చంద్రబాబునాయుడుని కుళ్లు కుతం త్రాలతో అలాకరణంగా అరెస్టు చేశారని మండి పడ్డారు. గత 35 రోజు లుగా పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా రోడ్లపైకి వచ్చి నిరసన కార్య క్రమా లు చేపడుతున్నారని, గత రెండు రోజులుగా ఆయన ఆరోగ్యంపై ఆందో ళన కరంగా ఉందని ఆరోగ్యం బాగుండాలని కులాలు, మతాలకు అతీత ంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా శ్రీమత్‌ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, నానా దర్గాలో ప్రార్థనలు, పాదయాత్రగా వెళ్లి పాల పాటిదిన్నె ఆంజి నేయస్వామి దేవాల యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. దేవుని ఆశీస్సులు చం ద్రబాబుపై ఉండాలని ఆరో గ్యంగా నిర్దోషిగా బయటకు రావాలని ప్రార్థిం చామన్నారు. ప్రజా సమ స్యల ను గాలికి వదిలేసిన రాక్షస ప్రభుత్వం ప్రతిపక్షాలను టార్గెట్ చేస్తూ ఇబ్బం దులకు గురి చేయడం తగదన్నారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబు నా యుడుని స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ద్వారా 2.13 లక్షల మంది నిరు ద్యోగ యువతకు నైపుణాభివృద్ది శిక్షణ ఇచ్చారని, ఈ రోజున వారు వివిధ రంగాలలో రాణిస్తున్నారన్నారు. అయితే వైకాపా ప్రభుత్వం కక్షపూ రితంగా వ్యవహరిస్తూ లేని అవినీతిని చిత్రీకరించి ఒక్కోసారి ఒక్కొక్క మాట మాట్లా డుతూ సాక్షాదారాల నుచూపలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని దుయ్య బట్టారు. వైకాపా ప్రభుత్వం ఎంత స్థాయిలో కుళ్లు, కుతంత్రాలు చేసినా ప్రజ లు నమ్మే పరిస్థితులో లేరన్నారు. వచ్చే రోజుల్లో వైకాపా పార్టీ గట్టిగా బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని ప్రత్యేక పూజలు

నల్లచెరువు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేసి అతనిపై వివిద రకాల కేసులు పెట్టి గత 34 రోజులుగా జైల్‌లో పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గత నాలుగు రోజులుగా చంద్రబా బు నాయుడు అనారోగ్యంతో బాధపడుతున్నా ఏమాత్రం కనికరం లేని ప్రభు త్వం ఇబ్బందు లకు గురి చేస్తుందని ఆయన త్వరగా కోలుకొని ఆరోగ్యంగా ఉండి మనోధైర్యాన్ని ప్రసాదించాలని, కుల, మత, వర్గాలకు అతీతంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, కదిరి నియోజకవర్గ టిడిపి నాయకులు శనివారం శ్రీమత్‌ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి నల్లచెరువు మండల పరిధిలోని శ్రీపాలపాటిదిన్నె ఆంజనేయస్వామి ఆలయ వరకు పెద్ద ఎత్తున టిడిపినాయకులు ఆద్వర్యంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది. అనంతరం ఆలయ అర్చకులు ఆంజనేయస్వా మివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు నారా చంద్ర బాబునాయుడు ఆరోగ్యంగా కోలుకోని కడిగిన ముత్యంలా త్వర గా విడుదల కావాలని, ఆ కుటుంబానికి ఆయు ఆరోగ్యాలను ప్రసాదించాలని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పాదయాత్రలో శ్రీకాంత్ నాయుడు, వనం గంగిరెడ్డి, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, ఆనంద, ఎక్స్‌కౌన్సిలర్ శంకర్, కుమారస్వామిరెడ్డి, ప్రకాష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బీజేపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా షేక్‌బాబ్‌జాన్



షేక్‌బాబ్‌జాన్

నంబులపూలకుంట, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

బీజేపి రాష్ట్ర మైనార్టీ మోర్చా ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా నంబులపూలకుంట గ్రామానికి చెందిన బీజేపి పార్టీ నాయకులు షేక్‌బాబ్‌జాన్ ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్‌బాబ్‌జాన్ మాట్లాడుతూ నాపై విశ్వాం ఉంచి నాకు ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోసం నమ్మి న సిద్దాంతం కోసం, నిరంతరం నిర్విరామంగా కృషి చేస్తానని పత్రికా ముఖ ంగా తెలియజేశారు. నాకు ఈ బాద్యత రావడానికి సహకరించిన శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్ స్వామి, బీజేపిమైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు షైక్‌బాజీ, బీజేపిరాష్ట్ర ఉపాధ్యక్షులు సోమగుట్ట విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ, సీనియర్ నాయకులు ఉత్తమ్‌రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి బూదిలి సుదర్శన్, బిల్డింగ్‌సెల్ స్టేట్ కో కన్వీన ర్ కుటాగుళ్ళ వెంక టేష్, రాష్ట్ర కార్యవర్గ సబ్యులు పిటి ఆంజిన ేయులు, వజ్రభాస్కర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, జిల్లాఉపా ధ్యక్షులు డియల్ అంజినేయులు, గుడిసె దేవాన ంద్, సీనియర్ నాయకులు మరియు సిబిఆర్ చా ను, కె.రామ్మోహన్, నాగార్జున, కుమార్ నాయు డు, చలపతి, చాను, సలీం, తాజు ద్దీన్, యంకె దిన్నె రమణ, మోహన్‌రెడ్డి, గురివి రెడ్డి, చంద్రమో హన్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటనర్సు, సూరి, జిల్లా నాయక ులకు ధన్యవాదాలు తెలిపారు.

# నేటి నుంచి సన్నదుర్గమ్మ దేవస్థానంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు



పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న సన్నదుర్గమ్మ దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు మీనళ్లి తాయన్న



దేవస్థానంలో కొలువైన దుర్గమ్మదేవి

బళ్లారి, అక్టోబర్14, ప్రభాతవార్త ; నగరంలోని పటేల్ నగర్‌లో గల శ్రీ సన్నదుర్గమ్మ దేవస్థానంలో ఆదివారం నుంచి దేవీ నవరాత్రి ఉత్సవాలు జరగనున్నట్లు, అలాగే 8వ వార్షిక ఉత్సవం కూడా జరగనున ్నట్లు దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు మీన ళ్లి తాయన్న తెలిపారు. దేవస్థానం ఆవరణలో శనివారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడి వివరాలు వెల్లడించారు. ఈనెల 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు దేవస్థానం వద్ద ధార్మిక పూజా కార్యక్రమాలతో పాటు వివిధ సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగు తాయన్నారు. ప్రతిరోజూ దేవికి అభిషేకంతో పాటు మంగళహారతి, 9 రోజులపాటు దేవికి వివిధ అలంకారాలతో భక్తుల సందర్శనార్థం దేవిని కొలువు చేస్తున్నట్లు పేర్కొ న్నారు. సాయంత్రం 4;30 గంటలకు హోమం జరుగుతుందని, శనివా రంనాడు బాలత్రిపుర సుందరీదేవిగా దుర్గామాతను అలంకరించడం జరుగు తుంది. ఇదే సందర్భంలో లక్ష్మిగణపతి, ఆదిత్యాది నవగ్రహ హోమం జరుగు తుంది. 16న అర్ధనారీశ్వరి అలంకరణతో పాటు లలిత సహస్రనామ హో మం, 17న గాయత్రీదేవి అలంకారంతోపాటు గాయత్రీ దుర్గాహోమం, 18న అన్నపూర్ణేశ్వరి అలంకా రంతో పాటు శ్రీమేధా దక్షిణమూర్తి హోమం, 19న లలితాదేవి అలంకారం, సాయంత్రం సీతారామ కళ్యాణోత్సవం జరుగు తుందన్నారు. 20న మహాలక్ష్మి అలంకారంతో రుద్ర స్వహకారసహిత దుర్గా హోమం, 21న సరస్వతిదేవి అలంకారంతో పాటు సుదర్శన మహానా రాయణ సరస్వతి హోమం, 22న దుర్గాదేవి అలంకరణ, చండీయాగంతో పాటు మహాపూర్ణాహుతి హోమం, 23న మహిశాసురమర్దిని అలంకరణ జరుగుతుందని వివరిం చారు. ప్రతిరోజూ సాయంత్రం 8;45 గంటలకు విశేష పంచామృ తాబి షేకం, 19న సాయంత్రం సీతారామ కళ్యాణో త్సవానికి ఈసారి మండ్య జిల్లా మేలుకోటే నుంచి సీతారాముల విగ్రహాలను తెప్పించడం జరుగుతుం దని వివరించారు. ఇదే మొదటిసారిగా 2016 మంది మహిళలకు ఒడి నింపే కార్యక్రమం ప్రతిరోజూ ఉదయం 9 నుంచి ఉదయం 11;30 గంటల వరకు జరుపుతున్నట్లు తెలిపారు. ఒకేరోజు ఈ కార్యక్రమం జరిపితే ఒత్తిడి పెరుగు తున్న దృష్ట్యా తొమ్మిది రోజులపాటు ప్రతిరోజూ ఒడి నింపే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఇందుకోసం మహి ళల పేర్లు నమోదు చేయడం జరుగుతుందన్నారు. సాయంత్రం జానపద గీతాలు, ఇంద్రజాల ప్రదర్శన, సంగీత, నృత్య రూపక ప్రదర్శనలు జరుగు తాయి. ఈ సందర్భంలో దేవస్థానం పాలకమండలికి చెందిన కిట్టా (కృష్ణ), హనుమంతప్ప, రమేష్, విజయ్, తిప్పన్న, సురేష్, రాధమ్మ, ఎర్రిస్వామి, అర్చకుడు సంతోష్‌లు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా ఉంటా

## - వైసిపి మూకల దాడిలో గాయపడ్డవారిని పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 14, ప్రభాతవార్త : అధైర్య పడకండి తాను అండగా ఉంటానని వైసిపి మూకల దాడిలో గాయపడ్డ ఓడీచెరువు మండలం వీరప్పగారిపల్లికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలకు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం వీరప్పగారిపల్లికి వెళ్లి దాడిలో గాయపడి అసుపత్రిలో చికిత్సలు చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న గంగులప్ప, ఆంజనేయులు, ఈశ్వరమ్మ, భాగ్యమ్మలను ఆరో గ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దాడికి గల కారణా లను తెలుసుకున్నారు. పల్లె వెంట పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహమ్మద్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, పార్లమెంట్ తెలుగు యువత జ యచంద్రారెడ్డి, నియోజకవర్గ బీసి సెల్ ప్రధాన కార్యదర్శి ఆంజ నేయులు, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాద్రి, గ్రామ కమిటీ అధ్య క్షుడు శంకర య్య, మైనార్టీ సెల్ షామున్, గండికోట భా స్కర్, రామచంద్ర, హనుమం తు తదితరులు ఉన్నారు.



గాయపడ్డ వారిని పరామర్శిస్తున్న పల్లె

# ఘనంగా కర్ణాటక రాజ్యోత్సవ ఆచరణకు అధికారుల సభ



సభలో కర్ణాటక రాజ్యోత్సవం నిర్వహణపై అధికారుల సభలో ప్రసంగిస్తున్న ఏడీసీ మహ్మద్‌జుబేరా

బళ్లారి, అక్టోబర్14, ప్రభాతవార్త ; నవంబర్ 1వ తేదీన కర్ణాటక రాష్ట్రం పేరును నామకరణం చేసి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ సంవత్సరం అత్యంత ఘనంగా కర్ణాటక రాజ్యోత్సవాన్ని ఆచరించాలని, ఇందుకోసం అధికారులు ఇప్పటి నుంచే ఆయా బృందాలకు అప్పగించిన కార్యాలు లోపదోషాలు లేకుండా అమలు జరపాలని అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేరా సూచించారు. జిల్లాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కర్ణాటక రాజ్యోత్సవం ఆచరణకు సంబంధించి ముందస్తు సభకు అధ్యక్షత వహించి ఆయన మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం ఏర్పడి 50 యేళ్లు పూర్తి అయిన నేపథ్యంలో ఈ సంవత్సరం కర్ణాటక రాజ్యోత్సవాన్ని జిల్లా యంత్రాంగం నేతృత్వంలో సాంప్రదాయ రీతిలో ఘనంగా ఆచరించేందుకు ఆయా ప్రభుత్వశాఖలు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని పిలుపునిచ్చారు. నవంబర్ 1వ తేదీన ఉదయం 11 గంటలకు మున్సిపల్ కాలేజీ మైదానంలో బహిరంగ కార్యక్రమం జరుగుతుంది. ఈ సందర్భంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్రచే జాతీయ పతాకావిష్కరణ జరుగుతుంది. దీనికి ముందు ఉదయం 9 గంటలకు మున్సిపల్ కాలేజీ మైదానం నుంచి వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిని తెలిపే శకటాలు, వివిధ కళాబృందాలతో కన్నడ మాతా భువనేశ్వరి చిత్రపటం భారీ ఊరేగింపు జరుగుతుంది. అన్నిశాఖల అధికా రులు, కన్నడపర సంఘసంస్థల కార్యకర్తలు, వివిధ స్కూళ్లు, కాలేజీల విద్యార్థులు తప్పనిసరిగా పల్గొనేలా చూడాలని చెప్పారు. ఇదే సందర్భంలో విద్యార్థులచే కన్నడ సంస్కృతిని చాటిచెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు, కన్నడిగుల పోరాటానికి సంబంధించి వివిధ నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. నగరంలోని బళ్లారి కోటకు విద్యుత్ దీపాలంకరణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, నగరంలోని ముఖ్య కూడళ్లలోనూ రంగుర ంగుల విద్యుత్ దీపాల డిజిటల్ లైట్‌లతో ముస్తాబు చేయాలని సభలో పాల్గొన్న అసిస్టెంట్ కమిషనర్ హేమంత్‌కుమార్, మహానగరపాలికె, నగరాభి వృద్ధిశాఖ అధికారులకు సూచించారు. సభలో అధికారులు కూడా తమతమ శాఖల కార్యాలయాలకు విద్యుత్ దీపాల వెలుగులు నింపాలని చెప్పారు.

# నేటి నుంచి చౌడేశ్వరి దేవి ఆలయంలో దసర మహోత్సవ వేడుకలు



శ్రీ చౌడేశ్వరి దేవి మూల విరాట్

కదిరి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం లో ఆదివారం నుంచి ఈ నెల 24 వ తేది వరకు దసరా మహోత్సవ వేడుకలు నిర్వహి స్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు సోంపల్లి సురేష్‌బాబు, కమిటీ సభ్యు లు తెలిపారు. అ మ్మ వారు వివిధ రూపాలలో భక్తులకు దర్శ నం ఇవ్వను న్నారు. ఆదివారం శ్రీజేష్ట దేవి అలంకారం, సోమవా రం శ్రీభ్రమరాంబ దేవి అలంకారం, మంగళవారం శ్రీ లక్ష్మీదేవి అలం కారం, బుధవారం శ్రీ అన్నపూ ర్ణేశ్వరి దేవి అలంకారం, గురువారం శ్రీగౌరి దేవి అలం కారం, శుక్రవారం శ్రీ సరస్వతి దేవి అలం కారం, శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలం కారం, ఆదివారం శ్రీదుర్గాదేవి అలంకారం, సోమవారం శ్రీ మహిసాసుర మర్దిని దేవి అలంకారం, మంగళ వారం విజయదశమి శ్రీచౌడేశ్వరి దేవి అల ంకారం, అదే రోజు సాయంత్రం 4 గంటలకు అమ్మవారి ఉత్సవ పల్లకి ఊరే గంపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రలు కావాలని తెలియజేస్తున్నామన్నారు.

# దోపిడి దొంగలు అరెస్టు

## - రూ.2 లక్షలు విలువ చేసే 25 గొర్రెలు స్వాధీనం - విలేకర్ల సమావేశంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ లింగన్న



నింధితులను అరెస్టు చూపుతున్న సిఐ వెంకటేశ్వర్లు

కదిరి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

గొర్రెలు దొంగతనం చేసే నలుగురు దోపిడి దొంగలను అరె స్టు చేసి వారి నుంచి రూ. 2 లక్షలు విలువ చేసే 25 గొర్రెలు స్వాధీనం చేసుకున్నట్లు కదిరి రూర ల్ సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివ రాలను ఆదివారం కదిరి రూరల్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన వెల్లడిం చారు. గత నెల 21వ తేదిన రాత్రి నల్లచెరువు మండలం నీలంవా ండ్లపల్లి గ్రామానికి చెందిన పక్కీరప్ప గొర్రెల మంద వద్ద కాపలా పడుకుని ఉండగా 7 మంది ముద్దాయిలు వారిపై కట్టెలతో దాడి చేసి వారిని మం చానికి కట్టివేసి గొర్రెల మందలో ఉన్న 50 గొర్రెలను రెండు ఆటోలలో తీసుకెళ్లినట్లు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదుపై జిల్లా ఎస్పీ, స్థానిక డిఎస్పీ శ్రీలత, ఆదేశాలతో రూరల్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ లింగన్న తన సిబ్బందితో కలసి బృందాలుగా ఏర్పడి గొర్రెలు దొంగిలించిన కె.శ్రీని వాసులు, కత్తి వెంకటేష్, ఎ.సిద్దేష్, కత్తి బయన్నలను తనకల్లు మండలం లోని రాకుంట్ల పల్లిలో అరెస్టు చేసి వారి నుంచి 2 లక్షలు విలువ చేసే 25 గొర్రెలను స్వాధీనం చేసుకున్నట్లు తెలి పారు. దొంగలను చాకచక్యంగా పట్టుకుని దొంగ సొత్తును స్వాధీనం చేసు కున్న సిఐ, నల్లచెరువు ఎస్ఐ కెఎం.లింగన్నను ఎస్పీ అభినందించారు.

# కాలేజీ విద్యార్థిని అత్యాచారం కేసులో నిందితుల అరెస్ట్

## - బళ్లారి మహిళా పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలిచే కేసు నమోదు



విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుల్లో ఒక్కడైన నవీన్

బళ్లారి, అక్టోబర్14, ప్రభాతవార్త ; నగరంలోని ఓ కాలేజీ విద్యార్థినిని సినీ ఫక్కీలో కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బీకాం చదువుతున్న ఓ విద్యార్థినిని ముందుగా వేసు కున్న ప్లాన్ ప్రకారం ఆమె నలుగురి బాయ్ ఫ్రెండ్స్ యువతి పరీక్ష రాస్తుం డగా మీ అన్నయ్య పిలుస్తున్నాడని చెప్పి కాలేజీ నుంచి బయటకు పిలిపి ంచారు. ఆమె బయటకు రాగానే ఆటలో ఆమెను యువకులు తీసుకెళ్లి అనం తరం కిడ్నాప్ చేశారు. బళ్లారి నుంచి వెళ్లిన నిందితులు కొప్పళ జిల్లా సనా పుర వద్ద గల ఓ ప్రయివేట్ హోటల్‌కు సదరు విద్యార్థినిని తీసుకెళ్లి అక్కడ ఆమెపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు జిల్లా ఎస్పీ రంజిత్‌కుమార్ బం డారు విడుదల చేసిన ప్రతికా ప్రకటనలో తెలిపారు. నిందితుల నుంచి తప్పించుకొని నగరానికి చేరుకున్న విద్యార్థిని స్థానిక మహిళా పోలీస్‌స్టేషన్‌లో తనపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడిన నిందితుల వివరాలు తెలిపి, స్వయ ంగా ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్థానిక కౌల్ బజార్‌కు చెందిన నవీన్, షకీబ్, త నూ అనే యువకులతో పాటు నలుగు రిపై కేసు నమోదు చేసినట్లు, ప్రస్తు తం నిందితుల్ని పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ పేర్కొ న్నారు.

# 384 టెట్రా కర్ణాటక మద్యం స్వాధీనం



మద్యం వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 14, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎద్దులవారిపల్లి తాండాకు చెందిన శంకర్‌నాయక్ కార్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా శనివారం మహ మ్మదాబాద్ క్రాస్ వద్ద పట్టుకు న్నట్లు ఎస్సై మల్లికార్జునరెడ్డి తెలి పారు. కర్ణాటక మద్యం తరలిస్తు న్న ట్లు సమా చారం రావడంతో మహ మ్మదాబాద్ క్రాస్ వద్ద కాపుకాచి శంకర్ నాయక్‌ను అరెస్ట్ చేశామన్నారు. 4 బాక్సుల్లో ఉన్న 90 మిల్లీల సామర్థ్యం గల 384 టెట్రా మద్యం ప్యా కెట్లతో పాటు ఓ ద్విచక్ర వాహనాని న్ని స్వాధీన పరచుకుని కేసు నమోదు చేసి నట్లు ఎస్సై వెల్లడించారు. ఎస్సై వెంట ఏఎస్సై కిశోర్‌రెడ్డి, నరేష్, లోకేష్, కోలా ఆంజనేయులు ఉన్నారు.

# సామాన్యులకు అందని వైద్య సేవలు

నంబులపూలకుంట, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని సబ్ సెంటర్ వద్ద చిన్నపిల్లలకు, గర్భవతులకు ప్రతి శనివారం వ్యాధినిరోధక వ్యాక్సీన్ వేయడం లేదని మండల ప్రజలు వాపోతు న్నారు. మండల సబ్ సెంటర్ వద్దకు వ్యాధి నిరోదక వ్యాక్సీన్ కోసం కొంత మంది ప్రజలు వచ్చి వేచి చూసి తిరిగి ఇంటికి వెళ్ళడం జరుగుతోంది. వైద్యాధికారులు ఇలా నిర్లక్ష్యంగా ఉంటే సామాన్య ప్రజలకు వైద్యసేవలు ఎలా అందుతాయనీ, వైద్య అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరి ంచడం వల్లే ప్రైవేటు క్లీనిక్‌లు అధిక ఫీజులతో అత్యధిక డోసుతో మెడిసిన్ ఇవ్వడం వారి ఇష్టారాజ్యంగా వారు దోచుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు, నాయకులు స్పందించి వైద్యులు సమయపాలన పాటించి సామాన్య ప్రజలకు వైద్య సేవలు అందేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అనారోగ్యంతో వైసిపి కార్యకర్త మృతి



హుస్సేన్‌బీ పార్థీవదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే

తనకల్లు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పరాకు వాండ్లపలికి చెందిన వైసిపి కార్యకర్త హుస్సేన్ బీ అనారో గ్యంతో మృతి చెందడం జరిగిం ది. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సి ద్దారెడ్డి మృతుడు హుస్సెన్‌బీ పార్థీవదేహానికి నివాళులు అర్పిం చారు. అనంతరం మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్య క్రియల కోసం ఆర్థికసహాయం అందజే శారు. ఎమ్మెల్యేతో పాటు వైసిపినా యకులు రామ్‌దేశాయ్, మౌలాసాబ్, బిఎస్ నిజాం, లక్ష్మీదేవి, టోపిసాబ్, సమర, సాయిప్రతాప్, ఉత్తన్న, హిమ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల వనరుల కేంద్రానికి కుర్చీల వితరణ



కుర్చీలను యంఈఓకు అందజేస్తున్న ప్రదానోపాధ్యాయురాలు

నంబులపూలకుంట, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మ ండల వనరుల కేంద్రానికి నం బులపూలకుంట నివాసి ఎన్ ఆర్ఐ అచ్చిరెడ్డి నాగిరెడ్డి రూ. 40వేలు విలువ చేసే కుర్చీలను వితరణ చేయడం జరిగింది. ఈ కుర్చీలను పి.కొ త్తపల్లి ప్రాథ మికోన్నత పాఠశాల ప్రధా నో పాధ్యాయురాలు ఏ.జ్యోతి చేతు లమీదుగా మండల విద్యా ధికారి బి.గోపాల్‌నాయక్‌కి అందజేయడం జరిగిం ది. ఈ సందర్భంగా మం డల విద్యాధికారి, ఉపాధ్యాయులు దాత అచ్చిరెడ్డినాగిరెడ్డి చేసిన సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పి కుంట జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల ప్రదానో పాధ్యాయురాలు శిరీష, హరిప్రసాద్‌రెడ్డి, రామాంజినే యులు, శివయ్య, వెంకటరామి రెడ్డి, షరీఫ, చరణ్, ఆంజినేయులు, తదితర ఉపాధ్యాయులు, హెచ్ ఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, SHAIK KHATA, (old name) S/o. Shaik Moula Sab, D.No. 9-83, Gulzarpet, Anantapur Town & Anantapur Dist. - 515001. Changing my name from SHAIK KHATA (old name) to SHAIK KHAJAPEERA (New Name). Hence forth, I am being called as **SHAIK KHAJAPEERA** for all purposes.

04ATP14_04ATP14.qxd 14-10-2023 PM 10:51 Page 1



## చంద్రబాబు ఆరోగ్యంపై జైలు అధికారులు ఎందుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు

**- ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికలో స్పష్టంగా నిజాలు బయటపడ్డాయి - ప్రభుత్వం ఇప్పటికైనా చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలి - బాబు కోసం మేము సైతం కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత డిమాండ్ - చంద్రబాబు ఆరోగ్యం కోసం ఆంజనేయస్వామి సన్నిధిలో హనుమాన్ చాలీసా పారాయణం**



కరపత్రాలు పంచిపెడుతున్న దృశ్యం



దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

రామగిరి, అక్టోబర్ 14 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యం విషయంలో జైలు అధికా రులు ఎందుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత నిలదీశారు. ప్రభుత్వ వైద్యులు ఇచ్చిన నివేదికలోనే ఆయన ఆరోగ్య పరిస్థితి బాగా లేదని చెబుతున్నారని, అయితే జైలు అధికారులు మాత్రం అంతా బాగుందని ఎందుకు చెబుతున్నారని ప్రశ్నించారు. వీరి వెనుక ఎవరున్నారో సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. బాబు కోసం మేము సైతం కార్యక్రమంలోభాగంగా రామగిరి మండలం నసన కోట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్తూ చంద్ర బాబు అక్రమ అరెస్టు గురించి వివరించారు. చంద్రబాబు ఎలాంటి తప్పు చేయకపోయినా స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అక్రమంగా అరెస్టు చేసి ఆయన ఆరోగ్యం దెబ్బ తినే లా చేస్తున్నారని ప్రజలకు వివరించారు. అంతకు ముందు గ్రామంలోని ఆంజి నేయస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయ ణం చేశారు. టిడిపి నేతలు, గ్రామస్తులతో కలిసి చంద్రబాబు ఆరోగ్యం కోసం ఆయన నామ, నక్షత్రం, గోత్రం పేరుతో ప్రత్యేక పూజలు చేయించి హను మాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రిపరిటాల సునీత మాట్లాడుతూ.. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై మొదటి నుంచి తమకు అనుమానాలు ఉన్నాయని అయితే ప్రభుత్వం మాత్రం దీనిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పైగా చంద్రబాబు ఆరోగ్యం గురించి సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు మాట్లా డుతున్నారని ఫైర్ అయ్యారు. ఇప్పుడు సాక్షాత్తు ప్రభుత్వ వైద్యులే ఆయన చర్మం మీద దద్దుర్లు వచ్చినట్లు, చల్లని ప్రదేశాలలో ఆయన్ని ఉం చాలని సూచించారని సునీత అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆయన్ని సూపర్ స్పెషాలిటీకి తరలించి మెరుగైన చికిత్సలు అందించాలని ఆమె డిమాండ్ చేశారు. 73 ఏళ్ల వయ స్సులో చంద్రబాబును ఇలా ఇబ్బందులు పెడుతూ జగన్ పైశాచిక ఆనందం పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి తప్పు చేయాలని చం ద్రబాబు జైలులో ఇబ్బందులు పడుతూ గడుపుతున్నారని వేల కోట్ల అవినీ తి చేసి జగన్ మాత్రం బయట తిరుగుతున్నారని ఆమె విమర్శలు చేశారు. ఇప్పటికే ప్రజలు ఈ ప్రభుత్వ కక్ష సాది. ంపులను స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వచ్చే ఎన్నికల్లో వీరికి కచ్చితంగా బుద్ధి చెబుతారని ఆమె అన్నారు.

## బాబుకు జైల్లో ప్రాణహాని తలపెట్టే కుట్ర

**- బాబుకు ఎద్దైనా జరిగితే ప్రభుత్వం బాధ్యత వహించాలి - మాజీ మంత్రి పల్లె**



బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న పల్లె

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 14, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రాణాలకు హానితలపెట్టే కుట్ర రాజమహేంద్రవం జైల్లో పథక రచన చేసు ్తన్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని కొండకమర్ల పంచాయితీ వీరప్పగారిపల్లిలో బాబుతో నేను కార్యక్రమంలో పల్లె పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌పై వైసీపి ప్రభుత్వ కక్ష పూరిత రాజకీయాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 34 రోజులుగా జైల్లో జరుగుతున్న సంఘటనలను గమనిస్తే చంద్రబాబుకు హాని తలపెట్టే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయన్నారు. హైప్రొఫైల్ గల వ్యక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలను కలి ్పంచకుండా చంద్రబాబు ఆరోగ్యం పట్ల నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తు న్నారన్నా రు. చంద్రబాబు కుటుంబ సభ్యులు బాబు మునుపటి కంటే 5 కిలోలు తగ్గారని అందోళన వ్యక్తం చేస్తుంటే జైళ్ల శాఖ డిఐజి కేజి పెరిగారనడం హాస్యా స్పదంగా ఉందన్నారు. చంద్రబాబుకు ఎద్దైనా హాని జరిగితే అందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికై నా గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరచి చంద్రబాబుకు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో వైద్యం చికిత్సలు అందిచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉరవకొండలో విత్తన వ్యాపారి ఇంట్లో భారీ చోరి..!

**- సినీ ఫక్కీలో రూ.10 లక్షలు నగదు అపహరించుకెళ్లిన దొంగలు - ఇంటి యజమానులరాలు ఇంట్లో నిద్రిస్తున్న సమయంలోనే చోరీ - చోరీ జరిగిన ఇంట్లో ఆధారాలు, వేలిముద్రలు సేకరించిన క్లూస్ టీం**



బీరువాలను దొంగలు తెరచిన దృశ్యం



వివరాలు వెల్లడిస్తున్న బాధిత దంపతులు గోపాల్‌రెడ్డి, మంజుల

ఉరవకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త

పట్టణంలోని పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని వీరశైవ నగర్‌లో నివాసము ంటున్న విత్తన వ్యాపారి వి.గోపాల్‌రెడ్డి ఇంట్లో శనివారం తెల్లవారుజామున భారీ చోరీ జరిగింది. తాళం వేసిన ఇంట్లో సినీ ఫక్కీలో చాకచక్యంగా ప్రవేశించిన దొంగలు బెడ్‌రూమ్‌లోని రెండు బీరువాలు తెరిచి అందు లోని 10 లక్షల రూపాయల నగదును ఎత్తుకెళ్లిపోయారు. ఇంటి యజమాని గో పాల్‌రెడ్డి తెల్లవారుజాము 3 గంటల సమయంలో అత్యవసర పని నిమిత్త దుకా ణంవద్దకు ఇంట్లో నిద్రిస్తున్న తన భార్యను లోపలుంచి బయటినుండి ఇంటికి తాళంవేసి వెళ్లి పని మూగించుకొని అరగంటకే తిరిగి రాగా ఆలోపే చోరీ జరిగిపోయింది. అయితే చోరీ జరిగినట్లు భర్త వచ్చి ఇంట్లో నిద్రిస్తున్న భార్యను లేపేంతవరకు ఆమెకు చోరీ జరిగిన తెలియరా కపోవడం విశేషంగా చెప్పాలి. బాధిత దంపతులు తెలిపిన మేరకు వివరాల్లో వెళితే..విడపనకల్లు మండలం పెద్ద కొట్టాలపల్లి గ్రామానికి చెందిన వి.గో పాల్‌రెడ్డి గత కొన్ని సంవత్స రాలుగా ఉరవకొండలోని వీర శైవనగర్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని స్థానిక గవిమఠం ఆవరణంలో దుకాణం ఏర్పాటు చేసుకొని విత్తన వ్యాపారాన్ని భార్య మంజులతో కలిసి నిర్వహిస్తున్నాడు.

ప్రతిరోజు లక్షలాది రూపాయలు విలువచేసే వేరుశెనగ, పప్పుశెనగ తదితర విత్తనాలు కొనగోలు చేయడం, విక్రయించడం చేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం పప్పుశెనగ లోడ్ పంపగా వచ్చిన 10 లక్షల రూపాయల నగదును తెచ్చి ఇంట్లో పెట్టుకున్నాడు. రోజూ తరహాలో రాత్రి ఇంట్లో భారా ్యభర్తలు నిద్రించారు. అయితే శనివారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో దుకాణంవద్ద పప్పుశెనగ బస్తాలను లారీలో లోడ్ చేస్తున్న హమాలీల నుండి తాగడానికి నీళ్లు లేవని తీసుకురావాలని వ్యాపారి గోపాల్‌రెడ్డికు ఫోన్ వచ్చింది. దీంతో ఆయన క్యాన్‌లో నీళ్ళు తీసుకొని తన స్కూటీలో పెట్టుకొని ఇంట్లో నిద్రిస్తున్న భార్యను లోపలేపెట్టి బయట నుంచి ఇంటికి తాళంవేసి దుకాణానికి వెళ్లాడు. తిరిగి అరగంటకే గోపాల్‌రెడ్డి ఇంటికి రాగా ఇంటి తాళం తెరిచి ఉండటంతో గాబరాగా లోపలికి వెళ్లి చూడగా ఇంట్లోని ఒక బెడ్ రూమ్ లోగల రెండు బీరువాలు తెరిచి ఉండటం, వస్తువులు చిందర వందరగా పడి ఉండటాని ్న గమనించి పక్కగదిలో నిద్రిస్తున్న భార్యను లేపాడు. దీంతో బెడ్ రూమ్‌లోకి వచ్చి బీరువాలోని బట్టల కింద పెట్టిన 10 లక్షల రూపాయలు (500 రూపాయల చోట్ల కట్టలు) కోసం వెతకగా లేకపోవడంతో చోరీ జరిగిందని నిర్ధారించుకొని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో యుపీ ఎస్ సీఐ వి. హరినాథ్ సిబ్బంది హు టాహుటిన చోరీ జరిగిన ఇంటికి చేరుకొని ఇంటిలోపల బయట పరిశీలించి దొంగల కోసం గాలింపు మోదలు పెట్టారు. కాగా దొంగలు తాము బద్దలు కొట్టిన ఇంటి తాళాన్ని కూడా అక్కడ ఆనవాళ్లు దొరక్కుండా తమ వెంటే తీసుకెళ్లడం విశేషంగా చెప్పాలి. ఉదయం జిల్లా కేంద్రం నుండి క్లూస్ టీం వచ్చి ఆధారాలు, వేలి ముద్రలు సేకరించింది. కాగా చోరీ జరిగిన వీరశైవ నగర్‌లో ని సదరు ఇంటి వీధిలో ఒక్క ఇంటికి కూడా సీసీ కెమెరాలు లేకపో వడంతో దొంగలను గుర్తించడానికి పోలీసులు తలలు పట్టుకోవాల్సి వస్తోంది.

## త్వరితగతిన డిపిఆర్ పూర్తి చేయండి - ఎమ్మెల్యే



ఈ.కొత్తపల్లి గ్రామంలో ఎమ్మెల్యేకి స్వాగతం పలుకుతున్న వైసిపి నాయకులు



హంద్రీనీవా కాలువ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:

మండల పరిధిలోని హంద్రీనీవా కాలువ నుండి గాండ్లపెంట చెరువులకు నీటిని అందించే ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించి ఇరిగేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో నల్లచెరువు మండల పరిధిలో గల హంద్రీనీవా కాలువ ద్వారా గాండ్లపెంట మండలానికి నీటిని విడుదల చేసేందుకు ఇప్పటికే రూ. 44.4 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలియజేశారు. పనులకు సంబంధించిన డిపిఆర్ ప్రిపరేషన్ గత వారం రోజుల నుండి సర్వేలు నిర్వహించడం జరుగుతున్నదని, మూడు, నాలుగు రోజుల్లో వీటికి సంబంధించిన సర్వే పూర్తి చేసుకోబోతున్నామన్నారు. ఇరిగేషన్ అధికారితో కలిసి ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత వీలైతే అంత త్వరగా డిపిఆర్‌ను సబ్మిట్ చేయవలసిందిగా అధికారులు అదేశించారు. త్వరలోనే కాలువ పనులకు సంబంధించి టెండర్లను పిలిచేం దుకు అన్ని చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో హంద్రీనివా నివాసం ఇంజనీర్లు, మండల ఎంపిపి రమణారెడ్డి, వైస్ ఎంపిపి నారాయ ణస్వామి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి, నిరంజన్‌రెడ్డి, సానే హరినాథ్‌రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మెన్ ఆనందరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ కార్యక్రమం



మాట్లాడుతున్న డిఈఓ వి.నాగరాజు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ప్రీ ప్రైమరీ-1, ప్రీ ప్రైమరీ-2 (అంగన్‌వాడీ కేంద్రం)లో నమోదైన మూడు నుంచి ఐదు సంవత్స రాల వయసు గల పిల్లల్లో పునాదిస్థాయి అక్షరజ్ఞానం, సంఖ్యలకు సంబంధించిన జ్ఞానాన్ని ఎలా నేర్పాలో అంగన్ వాడీ వర్కర్లకు శిక్షణ ఇవ్వడానికి జిల్లా స్థాయిలో శిక్షణకు హాజరైన డిఆర్‌పిలకు (యస్.జి టీచర్లు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్)లకు ఇచ్చిన ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వి.నాగరాజు మాట్లాడుతూ.. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్.ఎల్‌ఎన్) శిక్ష ణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను మండలాల్లో అంగన్ వాడీ కార్యకర్తలకు సమర్ధ వంతంగా అందించాలని కోరారు. పునాది స్థాయి పిల్లలకు అక్షరాలు, అంకెలు బాగా నేర్పస్తే ఉన్నత తరగతుల్లో అభ్యా సం సులభంగా ఉంటుందని తె లిపారు. అలాగే ఎంపిక చేసిన పాఠశాల్లో 3,6,9 తరగతుల పిల్లలకు నవంబర్ 3వ తేదీన స్టేట్ ఎడ్యుకేషన్ అసిస్మెంట్ సర్వే (ఎస్ఈఎస్) జరుగుతు ంద ని, దసరా సెలవుల తరు వాత పిల్లతో బాగా ప్రాక్టీస్ చేయించి రాష్ట్ర స్థాయిలో మన జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కెర్ట్ ప్రతినిధి కేశవరెడ్డి, డైట్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఎఎంఓ చంద్రశేఖర్‌రెడ్డి, జిసిడిఓ మహేశ్వరి, నలుగురు ఎంఈ ఓలు, అసిస్టెంట్ ఎఎంఓలు పాల్గొన్నారు.

## ప్రజా క్షేత్రం నుంచి చంద్రబాబును దూరం చేసేందుకే వైకాపా కుట్ర

**- టిడిపి బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఆదినారాయణ**



ఆదినారాయణ

శింగనమల, అక్టోబర్ 14 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నా యుడును ప్రజా క్షేత్రం నుంచి దూరం చేసేందుకు వైకాపా కుట్ర చేస్తోందని టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్య దర్శి ఎం.ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారం ఆయ న పత్రికా ప్రకటన విడుదల చేస్తూ చంద్రబాబుపై అక్ర మ కేసులు బనాయించి 36రో జులోగా రాజమ ండ్రి సెంట్రల్ జైలుకే పరిమితం చేశారని, ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులు పెడుతు న్నార ని, 40 ఏళ్లకుపై గా రాజకీయ జీవితం, 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తికి కనీస సౌకర్యాలు కల్పించలేక వైకాపా ఇబ్బందులు పెడుతోం దని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చంద్రబాబునాయుడిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అవినీతికి కేరాఫ్‌గా.. అనంత కార్పొరేషన్

**- మీడియా సమావేశంలో పేర్కొన్న తెదేపా మాజీ కార్పొరేటర్లు - ఎమ్మెల్యే మౌనం వహిస్తున్నారంటూ ఆరోపణ**



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

అనంత కార్పొరేషన్ అవినీతికి కేరాఫ్‌గా మారిందని మీడియా సమావేశంలో తెదేపా మాజీ కార్పొరేటర్లు ఆరోపించారు. తలారి ఆదినారాయణ, రంగాచారి, సరిపూటి రమణ, రాజారావు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభు త్వం నాలుగున్నరేళ్ల కాలంలో కార్పొరేషన్లఓ జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. గత టిడిపి ప్రభు త్వం వైకుం ఠం ప్రభాకర్ చౌదరి చేసిన అభివృద్ధి మాత్రమే నగరంలో కనిపిస్తోందన్నారు. మీరు ఏవో రెండు రోడ్లు వేసినంత మాత్రాన అభివృద్ధి కాదన్నారు. కార్పొరేషన్‌లో కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని డిప్యూటీ మేయర్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారని, కనీసం వీధిలైట్లు కూడా వేసుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామని, కార్పొరేటర్ల ఆవేదన వ్యక్తంచేస్తున్నారని, కార్పొరేషన్‌లో సొమయ్యు అంతా ఎక్కడికి వెళ్లిందో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. ప్రజల నుంచి పన్నుల రూ పంలో వసూలు చేస్తున్న డబ్బు ఏమై పోతు ందని, కమిషనర్, ఎమ్మెల్యే, మేయర్ బాధ్యత వహించా లన్నారు. ప్రతిపక్షంగా అనంత అభివృద్ధికి సహకరి స్తామని, నగర అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. క ఆరోపరేషన్‌లో అవినీతి గురించి డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మాట్లాడుతున్నారని దీనికి ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు.

## చంద్రబాబు వైద్య ఆరోగ్య పరిస్థితిపై హెల్త్ బులిటెన్ విడుదల చేయాలి

**- టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పి.ఎం.లక్ష్మీప్రసాద్**



మాట్లాడుతున్న తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ ప్రతినిధులు

అనంతపురం ఓల్డ్ టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

నిరాధార ఆరోపణలతో అరెస్టు అయి 36రోజులుగా జైలులో సరైన సౌకర్యాలు లేక సమస్యలతో బాధపడుతున్న ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారాచం ద్రబాబునాయుడు ఆరోగ్య పరిస్థితి గురించి ప్రభుత్వం తక్షణం వైద్యుల ధ్రువీకరణతో కూడిన హెల్త్ బులిటెన్ విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిఎం లక్ష్మీప్రసాద్ డిమాండ్ చేశారు. శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో జిల్లా డాక్టర్ సెల్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు పత్తి హిమబిందు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు రాజ మండ్రి జైల్లో ప్రభుత్వం కల్పించాల్సి న కనీస సౌకర్యాలు కూడా సరిగ్గా లేక చంద్రబాబునాయుడుచర్మ సంబంధ సమస్యలు డిహైడ్రేషన్ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు ఆయన సతీమణి నారా భువనేశ్వరి తెలపడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయన ఆరోగ్యంపై తీవ్ర ఆదోళనకు గురి అవుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి జైల్లో తగిన వైద్యం అందిం చలేం అంది ంచలేని పక్షంలో ఎయి మ్స్ వైద్యుల సహాయం తీసు కొని ఆయనను ఆసుపత్రికి తీసు కెళ్లి ఆరోగ్య పరిస్థితి మెరుగ అయ్యేలాగా చూడాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్స్ సెల్ కమిటీ సభ్యులు డాక్టర్ జావిద్ మారుతి గౌడ్, సుధాకర్ షాబుద్దీన్, శివ, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌ను రాజకీయంగాఎదుర్కొనలేకనే వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు

**- రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో పాములరాయి వెంకటేష్**



మాట్లాడుతున్న బలిజ సంఘం నేతలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను రాజకీయంగా ఎదుర్కొనలేక వైఎస్ ఆర్‌సిపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రె డ్డిలు ఆయ నపై వ్యక్తిగత విమర్శలకు దిగుతూ ఉన్నారని, ఇది మంచి పద్ధతి కాదని రాయలసీమ బలిజ మహాసంఘం అధ్యక్షుడు పాములరాయి వెంకటేష్ తో పలికారు. కాకినాడ జిల్లా వేదికగా సామర్లకోటలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పవన్ కళ్యాన్ వ్యక్తిగత జీవితంపై చేసిన విమర్శలను దృష్టిలో ఉంచుకుని శనివారం నగరంలోని శ్రీనివాస్ నగర్‌లో ఉన్న బాలాజీ ప్రార్థన మందిరంలో రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కాపు కులాన్ని తక్కువ చేస్తూ పవన్ కళ్యాణ్ లాంటి వ్యక్తిపై వ్యక్తిగత దూషణలను దిగడం ఆయన స్థాయిని మరిచి ప్రవర్తించడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర విబజన జరిగిన తర్వాత దామోదరం సంజీవయ్య కాపులను బీసీలుగా మారుస్తూ చేసిన జీవోను తదనంతరం పదవిని చేపట్టిన నీలం సంజీవరెడ్డి కాపులు రాజకీయంగా ఎదుగకూడదు అనే దురుద్దేశ్యంతో బిసిలుగా ఉన్న మా కులాన్ని తిరిగి ఉన్నత కులంగా మార్చి కుల ద్రోహిగా మిగిలాడని అదే పంథాలో ప్రస్తుతం ముఖ్య మంత్రి కాపుల రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక కాపులను విమర్శిస్తున్నారన్నారు. ఇలాంటి వ్యక్తిగత విమర్శలకు దిగితే వైఎస్ఆర్‌సిపికి రాజకీయ సమాధి కట్టడం ఖాయమని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాయల సీమ బలిజ మహా సంఘం నాయ కులు కాయ గూర లక్ష్మీప్రసాద్, కృష్ణ మూర్తి, చలపతి, లక్ష్మీప్ర సాద్, పెద్దన్న, ప్రభాకర్, చంద్రశేఖర్, ముప్పర, కృష్ణ లోకేష్ తది తరులు పాల్గొన్నారు.

## మిరప పంటలలో తామర పురుగుల దాడిని తిప్పికొట్టే ఉత్పత్తులను ఉపయోగించండి - గోద్రెజ్ ఆగ్రోవెట్

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

గత సంవత్సరం 50-80 శాతం మిరప పంటలను ప్రభావితం చేసినది తామర పురుగు (త్రిప్స్). రసం పీల్చే కీటకాల్లో అతి ముఖ్యమైన గ్రూప్‌లలో ఈ త్రిప్స్ ఒకటి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కర్ణాటకలోని మిర్చి రైతులకు సంభావ్య ముప్పుగా ఇది కొనసాగుతోంది.

ప్రపంచ మిర్చి ఉత్పత్తిలో భారత దేశం దాదాపు 36 శాతం వాటాను కలిగి ఉన్నందున, త్రిప్ పై సమర్ధవం తంగా పనిచేసే ఉత్పత్తులను వాడడం ద్వారా పంటలను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడం చాలా ముఖ్యం. అని గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్, క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, సిఇఓ రాజవేలు ఎన్‌కె అన్నారు. మొక్క ఉపరితలాన్ని త్రిప్స్ తినివేస్తాయి. మిరప మొక్క భాగాల నుంచి కణ రసాన్ని పీలుస్తాయి. దీని ఫలితంగా పువ్వులు ఎండిపోవడం, వాడిపోవడం వల్ల పంట దిగుబడి తగ్గుతుంది. రైతులు త్రిప్స్‌ను పూర్తిగా ఎదుర్కొనేందుకు సహాయపడే ఉత్ప త్తిని సరిగ్గా ఉపయోగించడం చాలా ముఖ్యం అన్నారు. ఉదాహరణకు, మొద టి పిచికారిగా గ్రేసియాతో ప్రారంభించటం చేయాలి. అది రైతులు ఆరోగ్య కరమైన పంటను పొందడంలో సహాయపడుతుందన్నారు. తద్వారా ఆర్థిక నష్టాలను తగ్గించవచ్చు. రైతులు తెగులు ఉనికిని లేదా లేకపోవడాన్ని సరైన పర్యవేక్షణ ద్వారా మాత్రమే గుర్తించగలరని, పంటలపై దాని సమృద్ధిని అం చనా వేయగలరు. అవసరమైన పురుగు మందును కచ్చితంగా ఎంచుకోవ డానికి ఈ సమాచారం కీలకం. అందువల్ల, మంచి దిగుబడి కోసం పురుగు మందుల యొక్క న్యాయబద్ధమైన ఉపయోగంపై మేము రైతులకు అవగా హన కల్పిస్తూనే ఉన్నామని రాజవేలు తెలిపారు.

## నేడు ఏపియూడబ్ల్యూజే జిల్లా మహా సభ

అనంతపురం, అక్టోబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియుడబ్ల్యూజే) జిల్లా మహాసభ ఈ నెల 15న (ఆదివారం) నిర్వహించనున్నట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు పయ్యావులప్రవీణ్, ప్రధాన కార్యదర్శి షేక్ మహ్మద్ అయూబ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల ఆరున ఎన్నికైన నూతన కమిటీ ఆధ్వర్యంలో మహా సభ జరగనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు రామ్‌నగర్‌లోని ఎస్ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో జరిగే సభకు రాష్ట్ర నాయకులతోపాటు ఇతర జిల్లాల నాయకులు హాజరుకానున్నారు అని తెలిపారు. జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ట్రస్టుకు విరాళం



విరాళం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం వాస్తవ్యులు భగవంతుని సన్నిధిలో ఉన్నటువంటి కీర్తిశేషులు చెవ్వ రంగారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కుమార్తె భారతి, అల్లుడు హరినాథ్‌రెడ్డి, మనవరాలు గుణశ్రీ చైతన్యలు వృద్దులు, నిరాశ్రయ మహిళలు, పేద విద్యార్థులకు సేవలు అందిస్తున్నటువంటి ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆజాద్‌నగర్‌లోని ఆదరణ సేవా హోంనకు లక్ష రూపాయలు చెక్‌ను ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు లాల్ బాషా, ఉపాధ్యక్షురాలు ముంతాజ్‌కు విరాళం అందించారు. ఇదే విధంగా మరి కొందరు దాతలు స్పందించి ట్రస్టుకు చేయూతనందించాలని భారతి విజ్ఞప్తి చేశారు.

## విశ్వశాంతినగర్ నుంచి సచివాలయంకు పోవు ప్రజల ఇబ్బందులకు తాత్కాలిక పరిష్కారం

**రుద్రంపేట సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.**



రోడ్డుకు మట్టీని తోలిస్తున్న వైకాపా నాయకులు ఆదినారాయణ నాయక్



మట్టీని సదును చేస్తున్న జెసిబి

అనంతపురం రూరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీ విశ్వశాంతినగర్ నుంచి సచివాలయం 4కు పోయే రహదారి అంత గుంతలు ఏర్పాడి వాహనదారులు,ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతుండంతో వాహనదారులు ,ప్రజల ఇబ్బందులను అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తీసుకపోవడంతో ఆయన వెంటనే రోడ్డుకు మట్టీని తోలించి తాత్కాలికంగ్ పరిష్కారం చూపాలని ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ విశ్వశాంతినగర్ నుంచి సచివాలయం4 వరకు టీప ర్‌తో మట్టీని తోలించి జెసిబితో సదును చేసే పనులను సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ పరివేక్షించి రహదారిపై మట్టీని సదును చేయించి వాహనదారులు,ప్రజల ఇబ్బందులు పడకుండా తాత్కాలిక పరిష్కరం చూపడం జరిగిందన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు

**అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి దేగలకృష్ణమూర్తి**



దేగల కృష్ణమూర్తి

శింగనమల, అక్టోబర్ 14 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి తగదని అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధి కార ప్రతినిధి దేగలకృష్ణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన పత్రికా ప్రక టన విడుదల చేస్తూ, పరిశుభ్రమైన తాగు నీరు అందించడం లేదని అక్రమ కేసులతో చంద్రబాబును ఇబ్బందును సృష్టించాలని చూస్తున్నారని, ఇప్పటికే ఆయన ఐదు కిలోల బరువు తగ్గారని, ఈ సందర్భంగా చంద్రబాబు వ్యక్తిగత వైద్యుని కూడా అనుమతించి ప్రత్యేక పరీక్షలు చేయించాలని ఆయన పేర్కొ న్నారు. చంద్రబాబుకు ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిం చాలని ఆయన పేర్కొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణపు పనుల పరిశీలన



శిలాఫలకం వద్ద అరిందం మోదక్



బ్రిడ్జి నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 14 ప్రభాతవార్త

మండల పరిధిలోని తరిమెల గ్రామం నుంచి చిట్టూరు గ్రామానికి మద్యలో పెన్నానదిపైన నూతనంగానిర్మిస్తున్న బ్రిడ్జి పనులను శనివారం భారత ప్రభుత్వ ఉన్నతాధికారి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ హరిందం మోదక్, రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, ఎంపి తలారి రంగయ్యలు పరిశీలించారు. నిర్మాణపు నవులకు సంబంధించి, సంబంధత అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం 137 మీటర్లు పొడవు, 8.40 మీటర్ల వెడల్పు విస్తీర్ణంతో దాదాపు 3.60 కోట్ల ఎంపి నిధులతో నిరామంణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మ నశ్రీరామిరెడ్డి, వైకాపా నాయకులు తరిమెల వంశీగోకుల్‌రెడ్డి, కంచి రెడ్డి భాస్కర్‌రెడ్డి, సర్పంచుఓబులేసు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీలకు మరింత ప్రాచుర్యం కలిపిస్తున్న కియా

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 14 ప్రభాతవార్త

ఈవి కొనుగోలు చేసేటప్పుడు సంకోచం కలిగించే సమస్యలకు పరిష్కారాలను అందించడంపై కియా దృష్టి సారించింది. మేము వివిధ ధరల వద్ద పూర్తి స్థాయి ఈవిలను అందించడం ద్వారా కస్టమర్ అంచనాలను అందుకుంటూము, చార్జింగ్ సదుపాయాల లభ్యతను మెరుగుపరుస్తామని ప్రెసిడెంట్, సీఈఓ హోసంగ్ సాంగ్ పేర్కొన్నారు. స్థిరమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడం, మా వినియోగదారుల అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నారము. మేము మొత్తం కష్టమర్ ప్రయాణాన్ని డిజిటల్ నుంచి ఆన్‌లైన్ వరకు ప్రతి చోటా సాధ్యమైనంత ఆనందించేలా చేయాలనుకుంటున్నామని బ్రాండ్ కస్టమర్ అనుభవ విభాగం హెడ్ చార్లెస్ ర్యూ పేర్కొన్నారు. బ్రాండ్ యొక్క లక్ష్యం 2026 నాటికి ఒక మిలియన్ ఎలక్ట్రిక్ వాహనాల వార్షిక అమ్మకాల లక్ష్యాన్ని సాధించడం, 2030 నాటికి సంవత్సరానికి 1.6 మిలియన్ యూనిట్లకు పెంచడమని చెప్పారు.